

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి


శనివారం 31 జనవరి 2026

పేజీలు 12


# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

ఇన్నోవేషన్లను ప్రోత్సహిస్తున్నాం... స్టార్టప్ కంపెనీలకు అండగా ఉంటున్నాం

- నీటి సంరక్షణపై కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్
- విద్యార్థులతో ముఖాముఖీలో సీఎం చంద్రబాబు
- కుప్పంలోని ఆగస్త్య అకాడమీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టిన ముఖ్యమంత్రి
- కుప్పంలో కృష్ణా జలాలకు హారతి ఇచ్చిన సీఎం
- కుప్పంలో చంద్రబాబు మూడు రోజులు పర్యటన ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. వినూత్నఆలోచనలకు భవిష్యత్ కాలంలో మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వినూత్నంగా ఆలోచన చేసేవారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని, యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గానికి శుక్రవారం చేరుకున్నారు. తొలిరోజు పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3కోట్ల వ్యయంతో 11వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ టీచర్ ట్రైనింగ్

మిగతా 8లో






# లడ్డులో కల్తీ నెయ్యిపై సిట్ ఛార్జ్‌షీట్

- భక్తులు మనోభావాలు దెబ్బతీసేలా వైసిపి అవాస్తవ ప్రకటనలు
- టీటీడీ పవిత్రను భ్రష్టు పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు
- లడ్డు నెయ్యి టెండర్లలో నిబంధనలు ఉల్లంఘించిన వైసిపి
- 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు చేసి 20 కోట్లు లడ్డూలు విక్రయం
- సరైన సామర్థ్యం లేని సంస్థలకు నెయ్యి టెండర్లు అప్పగించి కమిషన్లు నొక్కారు
- ఎన్‌డిడిబి దర్యాప్తులో జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చింది
- యావత్ హిందూ సమాజానికి చెప్పాలి
- టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు



8 లో

# టీటీడీ ఛైర్మన్‌ను కలిసిన

## నేటి దినపత్రిక సూర్య ఛైర్మన్ నూకారపు సూర్యప్రకాష్ రావు

- ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం
- నేటి దినపత్రిక సూర్య ఛైర్మన్‌కు ఘనంగా ఆహ్వానం పలికిన టీటీడీ ఛైర్మన్
- టీటీడీ ఛైర్మన్ తీసుకుంటున్న నిర్ణయాలపై సూర్య ప్రకాష్ రావు హర్షం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్ నాయుడును నేటి దినపత్రిక సూర్య ఛైర్మన్ నుకారపు సూర్యప్రకాష్ రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను ఘనంగా సన్మానించారు. ఆత్మీయంగా ఆయనతో పలకరించారు. నేటి దినపత్రిక సూర్య ఛైర్మన్ నుకారపు సూర్యప్రకాష్ రావుకు ఘనస్వాగతాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పలికారు. వారిని ఘనంగా సన్మానించారు. ఆయనకు



పుష్పగుచ్ఛం అందించి ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిటిడిచైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో చేస్తున్న అభివృద్ధి గురించి ప్రత్యేకంగా చర్చించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తీసుకున్న నిర్ణయాలపై ఆయన పెద్ద ఎత్తున హర్షంవ్యక్తం చేశారు. టీటీడీ అభివృద్ధి వేగవంతంగా సాగుతోందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వామి వారి భక్తులు పెద్దఎత్తున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి వస్తున్న భక్తులకు అందిస్తున్న లడ్డు ప్రసాదాలు అన్నప్రసాదాల నాణ్యతపై టీటీడీ ఛైర్మన్ ఎంతో అభినందనీయమని ఆయన కితాబు అందించారు. భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లు వారికోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో లాభదాయకంగా వ్యవహరించడం గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. వారిద్దరి మధ్య ఆత్మీయ పలకరింపు ద్వారా సుదీర్ఘంగా టిటిడి చేస్తున్న అభివృద్ధిపై చర్చించారు. టీటీడీ ఛైర్మన్ చేస్తున్న అభివృద్ధి భక్తుల సంక్షేమానికి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో స్వామివారి భక్తులు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. టీటీడీ

మిగతా 8లో

# హత్యకు కుట్ర.. 20 మంది రౌడీ మూకలతో దాడి

- ఒకరి పరిస్థితి విషమం.. మరికొందరికి గాయాలు
- ఓ పత్రిక పేరుతో దందాలు, అరాచకాలు ఆపై హత్యలు
- అధికారులను, నాయకులను బెదిరింపులు బ్లాక్మెయిల్ చేయడమే ఇతని నైజం
- నేరాలు చేయడమే లక్ష్యం
- నేరస్తులకు అండగా నిలవడంమే ఇతని నైజం
- ఎదిరించిన ఓ ఎస్ఐపై గతంలో దాడి

**తిరుపతి కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:** ఓ పత్రికను అడ్డం పెట్టుకొని అవినీతి, అక్రమ దందాలు, సెటిల్మెంట్లు చేసే స్థాయి నుండి అధికారుల అండతో నేరాలు చేసేస్థాయికి ఎదిగాడు. చెన్నై తదితర ప్రాంతాల నుండి రౌడీ మూకలను తెప్పించి వారి చేత హత్యాయత్నం చేసిఒకరు ప్రాణాలను తీసే స్థాయికి దిగజారాడు. నిజాలు నిర్భయంగా, నిజాయతీగారాసే విలేకరుల వార్తలకు ఎలాంటి అనుమతులులేని



(సూర్య) అని ముందుగా పత్రికను అడ్డం పెట్టుకొని రీజనల్ బ్యూరో అంటూ ఖండన వార్తలు రాస్తూ జర్నలిజం నైతిక విలువలను దెబ్బతీశాడు. ప్రస్తుతం ప్రజాభూమి రీజనల్ బ్యూరో అంటూ అధికారులను కూడా లెక్క చేయకుండా అతనికి నచ్చిన విధముగా ఇష్టానుసారంగా వార్తలు రాస్తూ వ్యవహరించాడు. ఎవడు తవ్వుకున్న గుంటలో వాడే పడినట్లు నేరస్తును కాపాడుబోయి చివరికి ఓ వ్యక్తిపై దాడి చేసి హత్యాయత్నం

మిగతా 2లో

## సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరించిన కలెక్టర్ వెంకటేశ్వర్



రేణిగుంట, మేజర్‌న్యూస్: శుక్రవారం రేణిగుంట పట్టణంలో పర్యటించిన తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్. పర్యటనలో సూర్య నేటి దినపత్రిక 2026 సంవత్సరం డైరీ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక యాజమాన్యానికి పాత్రికేయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## ఆరూరులో విద్యా సామాగ్రి పంపిణీ

చిట్టమూరు మేజర్‌న్యూస్: చిట్టమూరు మండలం ఆరూరు ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ జిలానీభాషా సౌజన్యంతో విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు రీడింగ్, ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, పెన్సిల్‌లను అందజేశారు. డాక్టర్ జిలానీ భాషా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ఉపాధ్యాయుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రెటరీ సుధాకర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ సురేందర్ రెడ్డి, స్టేట్ సెక్రెటరీ గిరిబాబు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా కార్యదర్శి మీరా మొహిద్దిన్, కరిముల్లా, పసల వెంకటేశ్వర్లు, కిషోర్, సాయిబుల్లా, స్థానిక ప్రధానోపాధ్యాయురాలు శ్రీ లక్ష్మీ, టిఎంఆర్ ప్రిన్సిపల్ షేక్ రహంతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఎస్పీకి సింగంశెట్టి అభినందనలు

తిరుపతి, మేజర్‌న్యూస్: తిరుపతి అడిషనల్ ఎస్పీ రవి మనోహర చారి రాష్ట్రపతి మెడల్‌కు ఎంపికైనందున రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బ రామయ్య కలసి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఏఎస్పీ కార్యాలయంలో రవి మనోహర్‌ఆచారిని సింగంశెట్టి సుబ్బ రామయ్యతో పాటు సంగీత బాబు ఒకల జనార్దన్ జంగం ముని సుబ్రహ్మణ్యం గంగయ్య చంద్రశేఖర్‌లు కలసి పుష్ప బుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పోలీసు శాఖలో రవి మనోహర చారి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని సుబ్బరామయ్య ఆకాంక్షించారు.



## అనాథ మృతదేహాలకు అన్నీతానై అంత్యక్రియలు

కుప్పం, మేజర్‌న్యూస్: అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ ఆ ఒక్కడు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎక్కడైనా అనాథలు మృత్యువాత పడితే వారికి అంత్యక్రియలు నిర్వహించేందుకు మొదటిగా గుర్తొచ్చే పేరు మాజీ సర్పంచ్ మణి (సుబ్రమణి). కుప్పం పట్టణంలోని నాలుగు రోజుల క్రితం చనిపోయిన గుర్తు తెలియని అనాథ శవానికి కుప్పం పోలీసు చక్రపాణి, డికే పల్లి మాజీ సర్పంచ్ మణిలు అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకొన్నారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా గుర్తు తెలియని వ్యక్తి సుమారు (70) నాలుగు రోజుల క్రితం కుప్పం బైపాస్ రోడ్డు పూల మార్కెట్ ఎదురుగా ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద అనారోగ్యంతో చనిపోయి ఉన్న శవాన్ని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అతని ఆచూకీ కోసం చూడగా ఎవరూ అతనికోసం రాకపోవడంతో శుక్రవారం ఈ అనాథ శవానికి కుప్పం పోలీసు చక్రపాణి, డికే పల్లి మాజీ సర్పంచ్ మణిలు తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు చేశారు. డికే.పల్లి మాజీ సర్పంచ్ మణి (సుబ్రమణి) మాట్లాడుతూ ఇప్పటి వరకు తన సర్వీస్ లో సుమారు 77 కు పైగా అనాథ శవాలకు తన సొంత ఖర్చులతో అనాథ శవానికి అంత్యక్రియలు చేశామన్నారు. కరోనా సమయంలో ఆయన ఒక్కరే ఇటువంటి ఎన్నో అనాథశవాలకు అంత్యక్రియలు, సేవా కార్యక్రమాలు చేపట్టి పట్టణంలో గుర్తింపు పొందారు. పట్టణ ప్రజలు, స్థానికులు, ప్రముఖులు డికే పల్లి మాజీ సర్పంచ్ మణి చేస్తున్న ఈ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుతున్నారు.



## మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి - ఎస్‌టియు

పలమనేరు మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మూడు దశల పోరాటానికి పిలుపు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా ఈరోజు జనవరి 30న గంగవరం మండల తహసిల్దార్ రేఖకు వినతిపత్రం సమర్పణ చేయడం జరిగింది. ముఖ్యంగా 12వ వేతన సంఘం ఏర్పాటు 30 శాతం మధ్యంతర మృతి 30 శాతం మధ్యంతర భృతి సిపిఎస్ రద్దు 2003 ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు ఓ పి ఎస్ అమలు ఉపాధ్యాయుల పనిభారం తగ్గింపు మొదలగు శుక్రవారం మెమోరాణం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి సుదర్శన చారిఆర్థిక కార్యదర్శి యేసురత్నం మహిళా నాయకులు షెహజాజి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .




# హత్యకు కుట్ర.. 20 మంది రౌడీ మూకలతో దాడి

(మొదటిపేజీ తరువాయి)

కేసులో ఇరుక్కుపోయాడు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని వడ్డీకండ్రిగ గ్రామానికి చెందిన ఓ మహిళపై నాలుగు రోజుల క్రితం యనమాల అశోక్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయపై డివి సత్రం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అయితే నేరస్తుడైన అశోకుని అదే గ్రామానికి చెందిన వలిపి విద్యాసాగర్ (ప్రజా భూమి రీజనల్ బ్యూరో) కాపాడే ప్రయత్నంలో అదే గ్రామానికి చెందిన బాధితరాలు కుటుంబసభ్యులతో వివాదానికి దిగాడు. ఈ వివాదం తారస్థాయికి చేరుకోవడంతో చేసేదిలేక విద్యాసాగర్‌ను ఎదిరించిన వారిని అంతం చేయుటకు విద్యాసాగర్ ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. వెంటనే సూళ్లూరుపేట, చెన్నై తదితర ప్రాంతాల నుండి సుమారు 20 మంది రౌడీ మూకలను తెప్పించి బాధితరాలు కుటుంబ సభ్యులను వెంబడించి హత్యాత్నం ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో వలిపి రమణయ్య కు తలపై బలంగా కొట్టాడు. దీంతో తల పగిలిపోయింది. మోటార్ సైకిల్ నడుపుతున్న హరినాథ్ కూడా కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని గాయపడిన వారిని 108 లో నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యంకొరకుతిరుపతిలోని ప్రైవేటుహాస్పిటల్‌కి తరలించారు.



అందులో వలిపి రమణయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే హత్యా హత్నం చేసిన వలిపి విద్యాసాగర్ (ప్రజా భూమి రీజనల్ బ్యూరో) వారి అనుచరులను దొరవారి సత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరికొందరు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

**అరాచకాలు ఆపై కక్ష సాధింపులు...**

వడ్డీకండగ గ్రామంలో ఏర్పడ్డ వివాదాలకు ప్రధాన నిందితుడుగా ఉన్న ఈ విలేకరును ఎస్సై పిలిపించడంతో నన్నే స్టేషన్ కు పిలిపిస్తావా...? నాపై వారు కేసు ఇస్తే కేసు నమోదు చేస్తావా... నీ అంతు చూస్తానంటూ బెదిరించి ఆపై పోలీస్ స్టేషన్‌లోనే ఎస్ఐ షర్ట్ పట్టుకొని కొట్టబోయాడు. దీంతో పోలీసులు ఇతనపై అసాలటి కేసు కూడా గతంలో డీవి సత్రం పోలీస్ స్టేషన్‌లో నమోదైనది. ప్రస్తుతం అధికారుల అండతో అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా చేసుకొని నేరాలు చేయుటకు కూడా వెనకాడటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, మండల ప్రజలు పలువురు బాధితులు కోరుతున్నారు. మరి అధికారులు ఇతనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి అని మండల ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : నెలవల

### జంగాలపల్లిలో నూతన పాఠశాల ప్రారంభం
### ప్రజా దర్బార్‌లో పలు అర్జీలు స్వీకరణ



పెళ్లకూరు మేజర్‌న్యూస్: ప్రజాసమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమంను ఏర్పాటు చేసిందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ అన్నారు. మండలంలోని పాలచురు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో ప్రజాదర్బార్‌ను స్థానిక టీడీపీ నాయకులు అక్కరపల్లి మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలను శిలా ఫలకాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అదేవిదంగా స్వచ్ఛరథం వాహనన్ని ప్రారంభించారు. ప్రజాదర్బార్‌లో పాల్గొని పలు అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రములోని ప్రజలకు అన్నివిధాల సహాయం చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్‌ను పంపిణీ చేస్తుందన్నారు. పంచాయతీ రాజ్ మంత్రి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ సూళ్లూరుపేట నియోజకవర్గానికి రూ.9కోట్లు అభివృద్ధికి సహకరించాన్నారు. రాష్ట్రములో ఉన్న ప్రజలకు ఉపాధి రావాలని ఇతర దేశాల నుండి అనేక కంపెనీలు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చారాన్నారు. అదేవిదంగా నియోజకవర్గంలో సీయం రీలీఫ్ కింద రూ.4కోట్లు ఇచ్చామాన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు అందరూ సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో పాలచురు పంచాయతీ పరిధిలో ఉన్న మామిడి కాలువను, కప్పగుంట కండ్రిగ రోడ్డును, జిల్లాపరిషత్ పాఠశాలను అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ఎంపిడిఓ ప్రమీల రాణి, తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ, చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడు, నాయకులు అక్కరపల్లి గోపాల్ రెడ్డి, మదన్ మోహన్ నాయుడు, నెలవలి సిద్దులయ్యనాయుడు, మురళీనాయుడు, సన్నారెడ్డి వేణు రెడ్డి, వేలూరు హరి బాబు రెడ్డి, పెళ్లూరు అనిల్ రెడ్డి, శిరసనంబేటీ సుందర్ రామిరెడ్డి, టీడీపీ యువనాయకులు నరేంద్ర యాదవ్, మల్లు ప్రసాద్, పెళ్లకూరు శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

# క్రిష్ణతేజలో హోరా హోరీగా ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్

### జాతీయ సదస్సులో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: రేణిగుంట రోడ్డులోని క్రిష్ణతేజ ఫార్మసీ కళాశాలల్లో మూడు రోజుల పాటు ఫార్మ థెరా– 2కె28 పేరుతో రీసెంట్ ట్రెన్డ్స్ ఇన్ ఫార్మా అండ్ క్లినికల్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు రెండవ రోజున ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ఫార్మసీ కళాశాలల నుంచి వందల సంఖ్యలో హాజరైన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లను చేసింది. ఇందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసి విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన పోటీలలో విజేతలు అతిథులు బహుమతులను అందజేసి అభినందించారు. అనంతరం జాతీయ సదస్సులో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని పలు నృత్య ప్రదర్శనలు చేసి వీక్షకులను అలరించారు. మూడవ రోజు శనివారం జాతీయ సదస్సులో ఫార్మాసూటికల్, క్లినికల్ రంగాలలోని తాజా పరిశోధనలు, నూతన సాంకేతికత, వినూత్న ఆవిష్కరణలపై నిపుణులు ఉపన్యాసాలు, సాంకేతిక సెషన్లు, రీసెర్చ్ పత్రాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సుమారు రూ.75వేలు విలువ చేసే బహుమతులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణతేజ చారిటీ ట్రస్టీలు కవిత, సాహితీ, రిటైర్డ్ ఎస్ఈ రంగనాథం, క్రిష్ణతేజ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయశంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్‌రెడ్డి, డైరెక్టర్ భాస్కర్‌పటేల్, డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి, అధ్యాపకులు, పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





## యంవి.రావు ఫౌండేషన్‌కు ఉత్తమ సేవారత్న పురస్కారం




**కోట, మేజర్‌న్యూస్:** శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన జాతీయ ఉత్తమ సేవా రత్న పురస్కారాన్ని కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన యంవి.రావు ఫౌండేషన్ నిర్వాహకులు లీలామెహన్ కృష్ణ, విజయలక్ష్మి, అందుకున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణానికి చెందిన పలువురు మేధావులు ఆధ్యాత్మిక వేత్తలు,సేవా తత్పరులు పురపాలకశాఖ అధికారులు, హాజరయ్యారు. నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ,కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ముప్పవరపు పద్మజ, ముప్పవరపు సుధారాణి వారి కుటుంబ సభ్యులను శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఘనంగాసన్మానించారు. శ్రీపతిచారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నరసింహులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాతో షీల్డ్ ప్రశంసా పత్రాన్ని అందజేసి అత్యంత ఘనంగా సన్మానించారు.

## బూదనం ఏ5లో జాతీయ స్థాయ టెన్నిస్ టోర్నమెంట్

**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై బూధనం వద్ద ఉన్న ఏ5 హోటల్‌లో ఈనెల 31నుంచి టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లునిర్వహాకుడు బధ్రి గిరి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గిరి మాట్లాడుతూ జికె గ్రూప్ ఐ అండ్ వి బయో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్నిస్ టోర్నీ విజేతలకు రూ.1 లక్ష బహుమతి ఇస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31వ నుండి ఫిబ్రవరి 6వ తేదీ ఎరకు ఐటా మెన్స్ టోర్నమెంట్స్ సింగిల్స్ అండ్ డబల్స్ జాతీయస్థాయిలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ జయప్రదం చేయాలని ఏ5 సంస్థ నిర్వాహకులు గిరి తెలియజేశారు. తమ సంస్థ ఆద్వర్యంలో ఇది రెండవ టోర్నమెంట్ అని మరిన్ని నిర్వహించేందుకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు.



## కుష్టు వ్యాధిపై అవగాహన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిపై స్పర్శలెప్రసి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఉదయం పిహెచ్‌సిలో కుష్టువ్యాధిపై ప్రచార పక్షోత్సవాల్లో భాగంగా సదస్సు నిర్వహించారు. ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ షాలోమ్ అరాఫత్, డిపిఎంఓ రాజేంద్ర ప్రసాద్, సిబ్బందితో కలసి పాల్గొన్నారు. జాతిపిత మహాత్మ గాంధి వర్ధంతికి ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అన్ని సచివాలయాలు, పంచాయతీలు, గ్రామాలలో కుష్టు వ్యాధిపై అవాగాహన గ్రామ సభలు నిర్వహించాలన్నారు.



## సమస్యలపై భాజపా నాయకుల వినతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రజలు, పార్టీకార్యకర్తల సమస్యలు పరిష్కారానికి భారతీయ జనతపార్టీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన జనతా వారధి కార్యక్రమంలో చిట్టమూరు సమస్యలపై ఆ పార్టీ నాయకులు పలువురు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. మండలంలోని మల్లాం పంచాయతీ కొక్కుపాలెంలో నెలకొన్న తాగునీటి సమస్యపై వినతి పత్రాన్ని అందించి నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరితగతను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పేటనరేష్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు దువ్వూరు శరత్‌చంద్రారెడ్డిలు పాల్గొన్నారు.



## గుణపాడు ఉన్నత పాఠశాల అభివృద్ధిపై డీఈఓకు వినతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం గుణపాడు ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరించాలని రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి డీఈఓని శుక్రవారం కలిసి విన్నవించారు. రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేతా సుధాకర్ రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి కందాటి రామిశెట్టి, తూపిలి సుదీర్‌లు గుణపాడు ఉన్నత పాఠశాల అభివృద్ధిపై దృష్టి సారించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విన్నవించారు. తిరుపతి జిల్లా సర్వశిక్ష అభియాన్ ఏపీసిని మర్యాదపూర్వకంగా కలిసి అసోసియేషన్ వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రజా సమస్యలపై తహసిల్దార్ పరిశీలన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మోమిడి గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజల సమస్యలపై తహసిల్దార్ శ్రీనివాసులు పరిశీలించారు. శుక్రవారం మద్యాహ్నం తాహసిల్దారు శ్రీనివాసులు, ఆర్ఐ పూర్ణ, సర్వేయర్, గ్రామ విఆర్ఓతో కలిసి మోమిడి గ్రామములో గత కొన్ని సంవత్సరములుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిశీలించి తగుచర్యలకు ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్నవారికి పట్టాలు రజకులకు దోబీఘాట్ కొరకు స్థలం కేటాయింపు, గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు స్థలం కేటాయింపుపై గతంలో ఎమ్మెల్యేకి గ్రామస్తులు విన్నవించుకోగా ఆ సమస్యలను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మేఘనూరు వెంకటకృష్ణయ్య, మూగ శంకరయ్య, కోట సతీష్‌యాదవ్, జాకీర్, ఈదురు శివయ్య, మనోహర్, నాగరాజు, జనసేన శ్రీనివాసులు బిజెపి నాగరాజు, నాగార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు.



**CHANGE OF THE SURNAME**

నేను అనగా గన్ను శారద (పాత పేరు) W/O చలువాడి సుబ్రహ్మణ్యం, R/o ఫ్లాట్ నెంబర్ 106, మొదటి అంతస్తు, ఎంకే నాయుడు కాలనీ, బైరాగిపట్టదా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి జిల్లా 517501, ఆంధ్రప్రదేశ్. నా ఇంటి పేరును గన్ను నుండి చలువాడిగా మార్చుకోవటం వలన ఇకనుండి నా పేరు **చలువాడి శారద** (కొత్త పేరు) అని తెలియజేస్తున్నాను.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, కె.పి అగ్రహారం పంచాయతీ కె.పి అగ్రహారం గ్రామ శ్రీరామ మందిరం. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
కే పి అగ్రహారం గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ ఏఎస్ఆర్ కండిగ శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ, అమ్మపల్లి గ్రామం శ్రీ కృష్ణ మందిరం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, కె.పి అగ్రహారం పంచాయతీ కె.పి అగ్రహారం గ్రామ బీసీ కాలనీ శ్రీ కృష్ణ మందిరం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
కే పి అగ్రహారం గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ రాచపాలెం శ్రీ మహం కాళీ యమ్మ ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, కె.పి అగ్రహారం పంచాయతీ కె.పి అగ్రహారం గ్రామ వరసిద్ధి వినాయక దేవస్థానం. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
కే పి అగ్రహారం గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామం శ్రీకృష్ణ మందిరం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామం ముత్తు మరియమ్మ ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, కె.పి అగ్రహారం పంచాయతీ జాండ్లపేట శ్రీ కృష్ణ మందిరం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
కే పి అగ్రహారం గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ, అమ్మ పల్లి గ్రామం శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ, రాచపాలెం గ్రామం శ్రీ కృష్ణ భజన మందిరం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ, పొన్నగల్లు గ్రామం శ్రీ కృష్ణ మందిరం ఆలయం కలదు. ఈ దేవస్థానం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయం నందు 15 రోజుల్లోఅభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
అమ్మపల్లి గ్రామ ప్రజలు,
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భారత్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భారత్. శుక్రవారం ఉదయం స్వామి వారి అభిషేక సేవలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భారత్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో, గత 18 నెలల్లో రాష్ట్రంలో ఎన్నో మంచి పనులు జరిగాయి. టిటిడి (ఋణ) సహా రాష్ట్రంలోని దేవాలయాలను చంద్రబాబు నాయకత్వంలో ప్రక్షాళన చేసాం. పరిశ్రమల శాఖ తరపున, క్యాబినెట్, ఏపీఐఐసి (ఞ్రా××జ) ద్వారా ఆమోదం పొందిన ఎంఓయులు (మీాఖం) త్వరగా కార్యరూపం దాల్చాలి. సమస్యలు లేకుండా ప్రాజెక్టులన్నీ నెలకొల్పితే, వచ్చే ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలను సాధించే అవకాశం. కొత్త వైరస్ గురించి వార్తలు వస్తున్నాయి, అటువంటివి ఏపీ రాకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. కర్నూలు నగరం కూడా బాగా అభివృద్ధి చెందాలని దేవుణ్ణి ప్రార్థించాను.

## శ్రీవారి అభిషేక సేవలో ఎంపీ కేశినేని చిన్ని

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఎంపీ కేసినేని చిన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం స్వామివారి అభిషేక సేవలో ఎంపీ కేసినేని చిన్ని కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ప్రార్థించా. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రానికి మంచి ప్రాధాన్యత దక్కాలని ఆకాంక్షించా. ప్రజలందరూ పండుగ వాతావరణంలో సంతోషంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు కలగాలని కోరుకున్నా. శ్రీవారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తప్పకుండా ముందుకు వెళుతుంది.








## కుప్పంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం

**-రూ.5 కోట్లతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన**
**- డిస్కవర్ కుప్పం టూరిజం వెబ్ సైట్ ను,పున్నమి రిసార్ట్ హోటల్ ను ప్రారంభించిన సీఎం**
**- కంగుంది హెరిటేజ్ విలేజ్-బౌల్టరింగ్ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కుప్పం రూరల్ మండలంలో వివిధ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. కంగుంది హెరిటెజ్ విలేజ్-బౌల్టరింగ్ పార్కును ప్రారంభించారు. రూ. 35 లక్షల వ్యయంతో హెరిటెజ్ విలేజ్-బౌల్డరింగ్ పార్కును ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ చేశారు. కంగుంది హెరిటెజ్ విలేజీలో 32 హోం స్టేలు, 9 టెంట్ అకామిడేషన్లను అందుబాటులోకి తెచ్చిన టూరిజం శాఖ వెల్లడించారు. హోం స్టేలు, టెంట్ అకామిడేషన్లల్లో ఉన్న వసతులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. పర్యాటలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం ఆదేశించారు. తమిళనాడు, కర్ణాటకకు సమీపంలో కుప్పం ఉండడంతో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి అన్నారు. వివిధ రకాల కళాకృతులు, పురాతన గోడ చిత్రాలతో కంగుంది హెరిటేజ్ విలేజ్ ..రాక్ క్లైంబింగ్ చేసేలా బౌల్డరింగ్ పార్కులో ఏర్పాట్లు.. చాలా బాగున్నాయని బెంగళూరుకు సమీపంలో కుప్పం ఉండడం పర్యాటకంగా కలిసి వచ్చే అంశమని ముఖ్యమంత్రి అన్నారు.

**పొరుగు రాష్ట్ర పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశం:**

పొరుగు రాష్ట్ర పర్యాటకులను ఆకర్షించేలా కుప్పంలో పర్యటక రంగం అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. డిస్కవర్ కుప్పం టూరిజం వెబ్ సైట్ ను లాంఛ్ చేసిన ముఖ్యమంత్రి..కుప్పంలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించేలా టూరిజం వెబ్ సైట్ ను ప్రారంభించారు. రూ. 4 కోట్ల ఏపీఎస్బీసీఎల్ సీఎస్సార్ నిధులతో కుప్పం పర్యాటక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. 18 లగ్జరీ రూంలు, యాంఫీ థియేటర్, మీటింగ్ హాల్, రెస్టారెంట్లతో పున్నమి రిస్టార్ట్స్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.




## తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి కటాక్షం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించారు. ఇందులో భాగంగా ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. తెప్పలను అధిరోహించిన స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో మొత్తం ఏడు చుట్లు తిరిగి భక్తులకు అభయమిచ్చారు. కాగా శుక్రవారం శ్రీ గోవిందరాజస్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి తెప్పపై ఏడు చుట్లు చుట్టి భక్తులకు కనువిందు చేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జపాన్ సైన్స్ ప్రోగ్రాంకు ఎస్వీయూ బృందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జపాన్ టోయామాలోని సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజె న్సీ ఆధ్వర్యంలో వచ్చేనెల 24 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే సాకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రొగ్రామ్‌కు ఎస్వీయూ బృందం హాజరుకానుంది. ఈ మేరకు ఎంపికైన బృం దానికి వీసీ నర్సింగరావు శుక్రవారం ప్రయాణ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జపాన్లో జరిగే సాకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు వర్సిటీ నుంచి ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ హేమలత రుద్రమదేవితో పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం మూడవ ఏడాది చదు వుతున్న విద్యార్థి బాలాజీ ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మూడవ ఏడాది చదువుతున్న విద్యార్థి సంజయ్ యాదవ్‌తో కూడిన బృందం హాజరుకానున్నా రని తెలిపారు. విద్యా, పరిశోధన, అధునా తన సైన్స్, టెక్నాలజీపై అవగాహనతో పాటు ప్రయోగశాల సందర్శనలు, నిపుణుల ఉప న్యాసాలు, సైన్స్ అండ్ ఇంజనీరింగ్ టెక్నా లజీ రంగాలలో సహకారం ప్రధాన లక్ష్యంతో ఈ ప్రోగ్రాం జరగనుందన్నారు. ఎంపికైన బృందాన్ని రెక్టార్ అప్పారావు, అధ్యాపకులు అభినందించారు.



## శ్రీ ప్రసన్నాంభ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మృత్యుంజయ హోమం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** భీష్మ ఏకాదశి సందర్భంగా నాయుడుపేట పట్టణ సమీపంలోని స్వర్ణముఖి నది తీరాన వెలసి ఉన్న శ్రీ ప్రసూనాంబ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మృత్యుంజయ హోమం కార్యక్రమం వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మద్దాలి సోమశేఖర్ రెడ్డి ఇందిర దంపతులు,మర్లపల్లి ఆనంద్ ఉభయ దాతలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త గూడూరు సుధీర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు గూడూరు ప్రభావతమ్మ, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు,ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు సతీష్ రెడ్డి,అంకయ్య అవధానం సుధీర్,అరిగొండ జయ రామ్, రేవతి,నిత్యా కృష్ణారెడ్డి, సంపత్,సురేష్ స్వామి,సందీప్, సుబ్బారెడ్డి,భాను తేజ,ఏఎన్ఆర్ సాయి పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అరకు వ్యాలీ ఔట్లెట్ ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అరకు వ్యాలీ కాఫీ ఔట్లెట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆసుపత్రి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి షాప్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో ప్రసూతి ఆసుపత్రికి గర్భవతులు వారి సహాయకులకు ప్రకృతి సిద్ధమైన అరకు కాఫీనీ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన అరకు కాఫీ బ్రాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాఫీ షాపును నిర్వహించుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కాఫీ షాప్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**విల్ చైర్లు, స్ట్రక్చర్లు ఆసుపత్రికి వితరణ...**

ప్రసూతి ఆసుపత్రికి ఇచ్చేసే బాలింత తల్లులకు సహాయార్థంగా అరకు కాఫీ షాప్ యాజమాన్యం వీల్ చైర్లు, స్ట్రక్చర్లను వితరణగా ఇచ్చారు. వీటిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతులు మీదుగా ఆసుపత్రి సూపర్డెంట్ ప్రమీల దేవి, ఆర్ఎంఓ, ఆర్ఆర్ రెడ్డికి అందజేశారు. కాఫీ షాప్ యాజమాన్యం వీల్ చైర్లు స్ట్రక్చర్లు వితరణ చేయడం పట్ల ఎమ్మెల్యే షాపు యాజమాన్యంను అభినందించారు.

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్న తిరుమల టూ టౌన్ పోలీసులు



**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, తిరుమలలో భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను తిరుమల టూ టౌన్ పోలీస్ వారు అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన నగదు మరియు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం తిరుమలలోని ఆర్‌బిజిహెచ్‌కార్ పార్కింగ్ వద్ద ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా, వారు భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకొని ముందుగా వారితో పరిచయం పెంచుకొని, వారి వెంట వెళ్లి, భక్తులు స్నానానికి వెళ్లిన సమయంలో వారి లగేజ్ బ్యాగులను దొంగిలించి, అందులోని నగదు, విలువైన వస్తువులను అపహరించేవారని నేరం ఒప్పుకున్నారు. తెలంగాణలోని జనగామ జిల్లాకు చెందిన కొండ బాలకృష్ణ ఏ రమేష్, తెలంగాణలోని హనుమకొండ జిల్లాకు చెందిన మండ నవీన్ కలిసి కర్ణాటక రాష్ట్రానికి చెందిన శివకుమార్ అనే భక్తుని వద్ద నుండి ఈ నెల 28న, ఈనెల 29న తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరో భక్తుని వద్ద నుండి తిరుమలలోని పిఎసి-5 కళ్యాణకట్ట షెడ్ల పరిసర ప్రాంతాల్లో పరిచయం పెంచుకొని, మాయమాటలతో వారి లగేజ్ బ్యాగులను స్వాధీనం చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. వీరి వద్ద నుండి రూ. 45,000 నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.




# గత వైసిపి పాలనలో అన్నీ ఉన్మాద చర్యలే

**-కల్తీ నెయ్యి నుంచి పరకామణి చోరీ వరకు శ్రీవారి శిక్ష నుంచి ఎవ్వరు తప్పించుకోలేరు -శాప్ చైర్మన్ రవి నాయుడు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** 2019-24 మధ్య ఐదేళ్ల కాలంలో వైసీపీలోని లీడర్ నుండి క్యాడర్ వరకు లెక్కలేనన్ని ఉన్మాద చర్యలకు తెగబడ్డారని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) చైర్మన్ రవి నాయుడు మండిపడ్డారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..2019 నుంచి 2024 వరకు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన బాబాయి వైవి. సుబ్బారెడ్డి,మరో బంధువైన భూమన కరుణాకర్ రెడ్డి టిటిడి బోర్డు చైర్మన్ లుగా ఉన్న సమయంలో తిరుమలలో అనేక అపవిత్ర,అవినీతి కార్యక్రమాలకు తెరలేపారని ధ్వజమెత్తారు.కోట్లాదిమంది భక్తులు ప్రీతిప్రాయంగా,అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూలను కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారని,తద్వారా 250 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో వారికి సిబిఐ నేతృత్వంలోని "సిట్" ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అమ్మ లేకుండా బిడ్డ పుట్టినట్లు..పాలు లేకుండా నెయ్యి తయారు చేయించిన ఘనత వారికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు నియమాలను సడలించారని,ఎక్కడో నార్త్ ఇండియాలోని బోలె బాబా డెయిరీ యజమానులపై వీరికి ఎందుకు అంత ప్రేమని ప్రశ్నించారు.బోర్డు రెజల్యూషన్ 371 లోని నియమ నిబంధనలను ఎందుకు పక్కన పెట్టారో కోట్లాదిమంది భక్తులకు సమాధానం చెప్పాలన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ స్పష్టంగా పేర్కొందన్నారు.అదేవిధంగా శ్రీవారి అన్న ప్రసాదంలో బియ్యం సైతం ఫైబర్ కలిసింది.దీనిపై బోర్డు స్పందించి విచారణ చేయించాలని కోరారు. చేయాల్సిన పాపాలు, ఘోరాలు అన్ని మీరు చేసి..సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లు క్షమాపణలు చెప్పాలని కరుణాకర్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హోమాలు యాగాలు చేయాల్సింది మీరు కాదని,మీలాంటి నీచులు ఈ రాష్ట్రంలో ఉన్నందుకు కూటమి పార్టీల నాయకులు చేయాలని అన్నారు.ఎన్ని రకాల అవినీతి కార్యక్రమాలు జరిగాయో,అందులోని పాత్రధారులను,సూత్రధారులను ఎవ్వరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని, చట్టం తన పని తాను చేసుకుని వెళుతుందని,ఆ శ్రీవారు వేసే శిక్ష నుంచి తప్పించుకోలేరని తేల్చి చెప్పారు.శ్రీవారి దర్శన టికెట్లు బ్లాక్ లో అమ్ముకున్న మాజీ మంత్రి రోజా సైతం స్వామివారి గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.సమావేశంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనారు మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# అరణియార్ పర్యాటక పనులకు అధనపు నిధులు కేటాయించండి

**– తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం**

**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** తుడా నిధులతో నిర్మాణంలో ఉన్న అరణియార్ పర్యాటక అభివృద్ధి పనులకు అధనపు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని కోరారు.తిరుపతి తుడా కార్యాలయంలో చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని శుక్రవారం కలుసుకొని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1.85 కోట్లు తుడా నిధులతో మొదటి విడత పనులైన వ్యూ టవర్ నిర్మాణం చివరి దశకు చేరిందని, ఇక బోటింగ్ జట్టి, బోట్లు కొనుగోలు, చిల్డ్రన్ పార్క్ తో పాటు వ్యూ టవర్ తుది దశ పనులు చేపట్టాల్సి ఉందని, అయితే నిధులు అయిపోవడంతో పనులు ముందుకు సాగలేని పరిస్థితి తలెత్తిందని ఎమ్మెల్యే వివరించారు.తన వినతులకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# స్కూల్ బస్సును ఢీ కొన్న కంటైనర్ లారీ : విద్యార్థులకు తీవ్ర గాయాలు : తప్పిన పెనుప్రమాదం

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ప్రైవేట్ స్కూల్ బస్సును వెనక వైపు నుంచి కంటైనర్ లారీ ఢీకొట్టడంతో బస్సులో ఉన్న విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి క్షీర సముద్రం బీసీ కాలనీ వద్ద జరిగింది. స్థానికుల కథనం మేరకు గంగాధర్ నెల్లూరు మండలం ఎట్టేరి లోని శ్రీ బానోదయ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ బస్సులో విద్యార్థులను ముద్ది కుప్పం నుంచి ఎక్కించుకుని వచ్చి క్షీర సముద్రం బీసీ కాలనీ వద్ద ఉన్న విద్యార్థులను బస్సు ఆపి ఎక్కిస్తుండగా చెన్నై నుంచి వస్తున్న కంటైనర్ లారీ అతి వేగంగా వచ్చి స్కూల్ బస్సును వెనుక నుంచి ఢీకొట్టడంతో బస్సు నుజ్జునుజ్జయింది ఈ ప్రమాదంలో మొత్తం 24 మంది విద్యార్థులు గాయపడగా అందులో ఇద్దరు విద్యార్థులు కాళు బస్సు సీటు దగ్గర ఇరుక్కోవడంతో స్థానికులు కట్టర్ సహాయంతో కట్ చేసి విద్యార్థులను వెలికి తీశారు ఎస్ ఆర్ పురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పిల్లలను తీసుకెళ్లే స్ట్రక్చర్ కూడా లేకపోవడంతో విద్యార్థులను వారి తల్లిదండ్రులు చేతి మీద తీసుకెళ్లారు గాయపడిన విద్యార్థుల వివరాలు ఎగువ ముద్దు కుప్పం గ్రామానికి చెందిన కుషాన్ , తేజస్, తులసి జిఎంఆర్ పురం గ్రామానికి చెందిన విద్యార్థులు లతీష్, గుణ శ్రీ ఉన్నారు. తీవ్రంగా గాయపడిన ఆరు మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అదేవిధంగా మరి తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు విద్యార్థులను అక్కడినుంచి వేలూరు సిఎంసి ఆసుపత్రికి తరలించి. చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సిఎంసి అధికారులకు ఆదేశించారు .. గాయపడిన వారి వద్ద ఎవరి వద్ద డబ్బులు తీసుకోవద్దు అని ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ డ్రైవర్ నీ అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమన్ తెలిపారు.







# సురుటుపల్లి ఆలయంలో నందీశ్వరునికి త్రయోదశి ప్రదోష పూజలు

**– ఆలయ ధర్మకర్తలి మండల చైర్మన్ పద్మనాభరాజు**

**బిఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో నేడు( శుక్రవారం) ప్రదోష పూజలు జరుగుతుందని ఆలయ ధర్మకర్తల్లి మండల చైర్మన్ పద్మనాభ రాజు పేర్కొన్నారు.ఆలయంలో ప్రతినెల పౌర్ణమికి ముందు, అమావాస్యకు ముందు త్రయోదశి తిథి రోజున సాయం సంధ్యవేళలో నందీశ్వరునికి విశేషంగా ప్రదోష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగా నేడు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు నందీశ్వరునికి త్రయోదశి ప్రదోష పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో భక్తులు 500 రూపాయలు కౌంటర్లో చెల్లించి ప్రత్యేక టికెట్ ద్వారా ప్రదోష పూజలో పాల్గొనవచ్చును అన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



# శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ లో జాతీయ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం

**– ఆర్టీవో దామోదర్ నాయుడు, ఎంజీఎం స్కూల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్**

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:



శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఈ పరివర్తన కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. జాతీయ రహదారి భద్రత వ్యాసరచన పోటీలలో ఎంజీఎం స్కూల్ విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఎంజీఎం స్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా మా స్కూల్ నుండే ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని తప్పక హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా ప్రోత్సహించాలని విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు, ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు పాల్గొన్నారు.

# రామకృష్ణ తీర్థ ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఫిబ్రవరి 1న ఆదివారం జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 12 ఏళ్ల లోపు చిన్న పిల్లలు, అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అనుమతించబడరు. మెడికల్ స్క్రీనింగ్ తర్వాతే భక్తులు తీర్థానికి అనుమతి.ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలను అనుమతించరు.గోగర్భం సర్కిల్ నుండి భక్తులకు అందుబాటులో ఆర్టీసీ బస్సులు.ఈ తీర్థానికి ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను అనుమతిస్తారు. ఉదయం 7 గంటలకు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడ వీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదాలు తదితర పూజా సామగ్రిని శ్రీరామకృష్ణ తీర్థానికి తీసుకెళతారు. అక్కడున్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

**భక్తులకు మార్గదర్శకాలు....**

12 ఏళ్ల వయస్సులోపు ఉన్న చిన్న పిల్లలు, అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు.పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతిస్తారు.భక్తుల అత్యావసర వైద్యం అందించేందుకు ఈ మార్గంలో టీటీడీ రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పాపవినాశనం మార్గంలో ఆరోజున ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలను అనుమతించరు. గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు ఏపీఎస్ఆర్టీసీ దాదాపు 40 బస్సులను ఏర్పాటు చేస్తోంది. ఈ తీర్థానికి వెళ్లే యాత్రికులకు టీటీడీ అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ, పాలు, కాఫీ, పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. భక్తులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని టీటీడీ మార్గదర్శకాలను పాటిస్తూ తీర్థానికి రావాలని విజ్ఞప్తి చేయడమైనది.కాగా రామకృష్ణ తీర్థం ఏర్పాట్లపై టీటీడీ విజిలెన్స్, పోలుసులు, ఇతర విభాగాలు అధికారులు శుక్రవారం పీఏసీ-4లో సమీక్ష నిర్వహించడం జరిగింది.

## బస్సు ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన ఎంపీ దగ్గుమళ్ల

– బాధిత విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజక వర్గం, ఎస్.ఆర్.పురం మండలం, క్షీరసముద్రం, బీసీ కాలనీ (ఎట్టేరి) వద్ద భానోదయ ప్రైవేట్ స్కూల్ బస్సును లారీ ఢీకొన్న రోడ్డు ప్రమాద ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. ఈ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులందరూ త్వరగా కోరుకోవాలి. విద్యార్థుల తల్లిదండ్రుల మనోవేదనను నేను పూర్తిగా అర్థం చేసుకుంటున్నాను. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించండి.. నేను ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. ట్రాఫిక్ నియమనిబంధనలను ఉల్లంఘించి, రోడ్డు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోండని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఎస్పీడీసీఎల్‌లో ఘనంగా గాంధీజీ వర్ధంతి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ లో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి ఆదేశాల మేరకు సంస్థ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్ఆర్డి) కె. గురవయ్య,డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి. అయూబ్ ఖాన్ లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు మహాత్మా గాంధీ అహింసా మార్గంలోనే అనేక ఉద్యమాలను చేపట్టారని తెలిపారు. నేటి సమాజంలో యువత గాంధేయ మార్గాన్ని అనుసరిస్తూ సమాజాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆదిశేషయ్య, ఎం. మురళి కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు,జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ,జనరల్ మేనేజర్లు సి హెచ్ రామచంద్రరావు,వి.విజయన్, వై.వెంకటరాజు, సి.ప్రసాద్,డి.సురేంద్ర రావు,శ్రీనివాసులు, ఎస్ఈ సివిల్ డి. తిరుమలరావు,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువలో చెత్తలు పేరుకుపోయినా పట్టించుకోని నగరి మునిసిపల్



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మునిసిపల్ పరిధిలో నున్నటివంటి ఆరవుకాపు వీధిలో గత కొద్ది రోజులుగా కాలువ లోని చెత్త లు ఎత్తడం లేదు దీని కారణంగా కాలువ నీరు ఇంటి లోపలకి వస్తున్నాయని, దీనికి తోడు దోమలు సైన్య విహారం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు దీనిపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులు సమస్యకు పరిష్కారం చేయాలనీ కోరారు.

## నేడు కౌన్సిల్ సమావేశం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పురపాలకసంఘం శనివారము ఉదయం 11.00 గం॥లకు నగరి పురపాలకసంఘ కౌన్సిల్ హాలు నందు నిర్వహించబడు కౌన్సిల్ సాధారణ సమావేశానికి చైర్ పర్సన్ పిజి. నీలమేఘం అధ్యక్షతన జరుపబడును. సదరు సమావేశమునకు వైస్-చైర్ పర్సన్ లు, వార్డు కౌన్సిలర్లు ,కో-ఆప్షన్ మెంబర్లు, కార్యాలయ విభాగాధిపతులు, ఇతర శాఖల అధికారులు అందరూ తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి



పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండల ఎస్టీయు ఉపాధ్యాయశాఖ మండల తాహసిల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎస్టీయు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పెద్దపంజాణి మండలశాఖ పెద్దపంజాణి తహసిల్దార్ వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యాచరణలో భాగంగా ఎస్ టి యు మండల నాయకులు మాట్లాతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం దశల వారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. నిరంతరం పెరుగుతున్న జీవన వ్యయం ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయమైన డిమాండ్ల అమలు అత్యవసరమైందన్నారు. కార్యక్రమంలో ఎస్ టి యు పెద్దపంజాణి మండల నాయకులు అధ్యక్షులు బాబురెడ్డి, ప్రధానకార్యదర్శి గురుప్రసాద్, వాసన్న, అంజాద్ అలీఖాన్, నారాయణ స్వామి, శివప్రకాష్ బాబు, రెడ్డివిజయ, ఉష, నీరజ, శోభ, అనూష, అరుణ, జయంతి, దేవరాజు సార్, మొహమ్మద్ రఫీ, సురేంద్ర, లక్ష్మీపతి, హరీష్, నాగరాజ,బాలాజీ, హేమావతి పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**వెంకటగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి దొమ్మరిపాలెంకి చెందిన సాలాపక్ష వెంకటేశ్వర్లు(47) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం రాత్రి మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవ పడ్డారని, పొద్దున్న చూసే సరికి ఉరి వేసుకుని చనిపోయాడు అని సమాచారం. సంఘటన స్థలంకి చేరుకున్న పోలీస్ లు సేవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి నలుగురు పిల్లలు అని సమాచారం.

# నెయ్యిలో కల్తీ జరగలేదని "సిట్" ఎక్కడ చెప్పింది?

-యాగాలు,హోమాలు చేస్తే మీ పాపం పోదు
-జనసేన తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** కల్తీ నెయ్యి కేసు విషయంలో వైసిపికి చెందిన మాజీ ఈవో ధర్మారెడ్డి, టిటిడి పాలకమండలి మాజీ చైర్మన్ లు అయినటువంటి వైవి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలకు సిబిఐ నేతృత్వంలోని స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీం (సిట్) ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిట్ దాఖలు చేసిన చార్జి షీట్ నందు జంతువుల కొవ్వు నెయ్యిలో కలిపినట్లు 210వ పేజీలో స్పష్టంగా ఉందన్నారు. అలాగే చాట్ జీపిటి లో కెమికల్స్ తో కల్తీ నెయ్యి ఎలా తయారు చేయవచ్చు అన్న విషయం స్పష్టంగా చెప్పబడిందన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ విధంగా అయితే ఐఏఎస్,ఐపీఎస్ లు బలయ్యారో..ప్రస్తుతం ఆయన కొడుకు జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాలకు అధికారులు బలవ్వడం బాధాకరమన్నారు. అప్పటి ఈవో ధర్మారెడ్డి, టిటిడి బోర్డు చైర్మన్ లు వైవి.సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి ను చెబితేనే కిందిస్థాయివారు కల్తీ నెయ్యిని తయారు చేశారని స్పష్టం చేశారు. ఈరోజు యాగాలు హోమాలు చేస్తున్న కరుణాకర్ రెడ్డి..తిరుమలను తాము అపవిత్రం చేసినందుకు యాగాలు చేస్తున్నాడా అని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వారి పాలనలో వారు చేసిన అవినీతి,అక్రమాలు, అరాచకాలకు గుడి మెట్లు కడిగినా, హోమాలు చేసినా వారి పాపాలు తొలగిపోవని మండిపడ్డారు. ప్రస్తుతం సిట్ సమర్పించిన ఛార్జ్ షీట్ ఆఖరిది కాదని,వాస్తవాలన్నీ త్వరలో బయటికి వస్తాయని, వాటి నుంచి ఎవరో తప్పించుకోలేరని,ఆ శ్రీవారే సరైన శిక్ష వేస్తారని పునరుద్ఘాటించారు. సమావేశంలో నేతలు హేమ కుమార్, రుద్ర కిషోర్,మనోజ్,ఆదినారాయణ, పురుషోత్తం,ముని,సాయి దేవ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే భూపాసు పుస్తకాల్లోని తప్పులకు దిద్దుబాటు



సత్యవేడు, మేజర్ న్యూస్: సత్యవేడు మండలంలోని రైతులు భూమి రిసర్వే ద్వారా ప్రభుత్వం నుండి పొందిన పాస్ పుస్తకాలలో నీ చిన్న చిన్న తప్పిదాలను సరిదిద్దడానికి రైతులు సంబంధిత వీఆర్వోలను సంప్రదించాలని స్థానిక తాసిల్దార్ రాజశేఖర్ ఓ ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సత్యవేడు మండలంలో రీ సర్వే పూర్తిచేసిన గ్రామాలైన ఆమ్బాకం, మదనంజెరి, తొండు కొలి, పేరడం, దళవాయి అగ్రహారం, శిరదంబుదూర్ గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రీ సర్వే ద్వారా ప్రభుత్వం జారీచేసిన భూ రైతు వారి పాస్ పుస్తకాలలో అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న తప్పిదాలను సరిదిద్దడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. పాస్ పుస్తకాల్లోని ఫోటో మార్పు, పేర్లలోని అక్షరాల మార్పు, కులం మార్పు, మొబైల్ నెంబర్ మార్పు, ఆధార్ మార్పు వంటి ఏ మార్పు కైనా రైతులు సంబంధిత సచివాలయ వీఆర్వోలను సంప్రదించాలన్నారు. రైతులు మార్పుకు సంబంధించిన ధ్రువీకరణ ఆధారాలతో వీఆర్వోలను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్పకు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమితులైన పి వెంకటప్పను టిఎన్ఎస్ఎఫ్, పరిశోధన విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎస్టి కమిషన్ సభ్యులుగా నియమి తులై మొదటిసారి తిరుపతికి విచ్చేసిన పి వెంకటప్పను పద్మావతి అతిథి గృహంలో ఆయన మిత్రబృందం, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు, పరిశోధన విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మిత్ర బృందం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, డాక్టర్ ఎన్ శేషాద్రి నాయుడు మాట్లాడుతూ వెంకటప్ప సామాన్య కార్యకర్త స్థాయి నుంచి విద్యార్థి నాయకుడిగా తెలుగుదేశం పార్టీలో అనేక హోదాలలో పనిచేసి నేడు ఎస్టి కమిషన్ సభ్యులుగా ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించడం శుభ పరిణామం తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. గిరిజనులు ఆదివాసుల సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు ముందు ఉంటానని ఆయన తెలియజేశారు. తనకు అవకాశం కల్పించిన ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధక విద్యార్థులు నాగేంద్ర నాయక్, లక్ష్మణ్, ఎస్వియూ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బి వెంకటేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి గంగాధరం, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, తరుణ్ నాయక్, ఉదయ, యశ్వంత్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌పివైఎన్ విద్యార్థులకు ఐఐటి మద్రాస్ ద్వారా ప్రతిభా పత్రాలు పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఐఐటి మద్రాస్‌తో అనుబంధంగా ఉన్న పాఠశాలల్లో ఒకటిగా ఉండటంతో శ్రీ శ్రీ పరమహంస యోగనంద విద్యార్థులు ఐఐటి మద్రాస్ అందించే సర్టిఫికేట్ కోర్సులో పాల్గొన్నారు. 12 వేర్వేరు కోర్సుల్లో 8 వారాల పాటు ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించబడ్డాయి. 22 మంది విద్యార్థులు కోర్సు పూర్తి సర్టిఫికేట్‌ను 6 మంది విద్యార్థులు పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌ను విద్యాలయ ప్రిన్సిపాల్ హెచ్.బి.ఆజాద్ హుస్సేన్ సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే పి.ఆర్.సి ని, పెండింగ్ డిఏలను,ఆర్థిక బకాయిలను, మెడికల్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏఎస్ సుబ్రహ్మణ్యం,రాష్ట్ర కౌన్సిలర్లు జయప్ప,తారక్ ఆర్థిక కార్యదర్శి నటరాజ్ మండల గౌరవ అధ్యక్షులు కోదండరామిరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు మండల కార్యదర్శులు మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. తాహసిల్దార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు తెలుపుతూ ఇచ్చిన వినతి ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## గొల్లపాలెంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు పంచాయతీ పరిధి లోని గొల్లపాలెం గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరం జరిగింది. ఈ పశు వైద్య శిబిరాన్ని తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పశు వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని పంచాయతీల వారీగా ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ పశు వైద్య శిబిరాలలో ఆవులు, గేదెలు, పెంపుడు జంతువులు కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ముఖ్యంగా పశువులు గర్భం దాల్చిన వాటికి ఎప్పటికప్పుడు పశు వైద్య సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి మంజుల, జె.వి.ఓ విజయ, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ప్రమాదంపై సింగల్ విండో చైర్మన్ విచారం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని శ్రీరంగరాజపురం మండలంలోని క్షీరసముద్రం వద్ద భానోదయ పాఠశాల బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటన తీవ్ర విచారకరమని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు, సింగల్ విండో చైర్మన్ పాములూరు శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రమాద ఘటనలో గాయపడిన విద్యార్థులకు వెంటనే అత్యవసర మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలన్నారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## తహసిల్దార్ ను సన్మానించిన మైనార్టీ నాయకుడు రహమతుల్లా



**వాకాడు, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఉత్తమ పుష్కరం అందుకున్న తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ను శుక్రవారం టిడిపి మండల మైనార్టీ నాయకుడు ఎస్.కె రహంతుల శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తాసిల్దార్ సయ్యద్ ఇక్బాలును మర్యాదపూర్వ కలిసి రాష్ట్ర ప్రభుత్వం చే పడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను పేద బడుకు బలహీన వర్గాలకు అందేలా చూడాలని కోరారు. ఆయన వెంట టిడిపి బూత్ సభ్యుడు చింతల కొండయ్య, కొండయ్య, మహేష్ ఉన్నారు.

## కె మణి నాయుడు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** మండలంలోని పల్లమాల, బి ఎన్ కండ్రిగ, నెలవాయి, కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సత్యవేడు నియోజక వర్గ వైసీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్, బి ఎన్ కండ్రిగ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కొణతనేని మణినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్రెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, అజయ్కుమార్రెడ్డి, రవిరెడ్డి, జయచంద్ర నాయుడు, రాజశేఖర్, కిరణ్యాదవ్, సురేష్ పాల్గొన్నారు.

## హెల్మెట్లను ధరించండి ప్రాణాలను కాపాడుకోండి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** హెల్మెట్ల ను ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అని ఎస్సై సుమన్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా మిత్రులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించడం వల్ల ప్రమాదం నుండి కాపాడుకోవచ్చని అన్నారు. హెల్మెట్ల వాడక ఆవశ్యకత పై మీడియా మిత్రులకు హెల్మెట్ల ను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఉన్న ప్రజలు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్లు ధరించకపోతే వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

## షికారిపాలెంలో పౌరహక్కుల దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద వెలగటూరు గ్రామ దాఖలా షికారిపాలెం ఎస్టి కాలనీలో శుక్రవారం పౌరహక్కులదినం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వీఆర్వో ఎస్సై మెడికల్ సిహెచ్ఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్, సిబ్బంది, ట్రాన్స్కో అధికారులు, ఈవోపీఆర్డి,సచివాలయ సిబ్బంది. గ్రామ పంచాయితీ సర్పంచ్, మాజీ సర్పంచ్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించండి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** భూ అక్రమార్కుల నుండి మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ను ఆశ్రయించిన రేణిగుంట కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు. శుక్రవారం రేణిగుంటలో పర్యటించిన ఆయనకు కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు ఈయూనియన్ సభ్యులు. రేణిగుంట మండలం గ్రామ పంచాయతీ పరిధిలో 1992 సం?లో సర్వే నెం.724లో 2.1/2 సెంటు లెక్కన 62 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశారు. ఆ స్థలంపై కన్నేసిన కొంతమంది భూబకాసురులు రౌడీ మూకలతో బెదిరింపులకు పాల్పడుతు మా స్థలంలో దౌర్జన్యంగా రూములు కట్టి మాపైకి దాడులకు పాల్పడుతున్నారు అని వారిపై తగిన చర్యలు తీసుకొని మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించాలి అని కోరారు.



## సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరించిన ఎక్సైజ్ సిఐ నరసా నాయుడు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** సూర్య నేటి దినపత్రిక డైరీ ఆవిష్కరించిన ఎక్సైజ్ శాఖ సిఐ నరసానాయుడు. శుక్రవారం అధికార్యాలయంలో డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ నరసానాయుడు మాట్లాడుతూ సూర్య నేటి దినపత్రిక యాజమాన్యానికి పాత్రికేయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థి ఆత్మహత్యపై న్యాయ విచారణ చేపట్టాలి



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అనుమానస్పద స్థితిలో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై న్యాయ విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల చిత్తూరు జిల్లా వెదురుకుప్ప మండలం పాత గుంట గ్రామానికి చెందిన తులసి రెడ్డి ఉప్పరపల్లి సమీపంలోని బిఎస్ఆర్ జూనియర్ కళాశాల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరికీ తెలిసిందే. అయితే ఈ సంఘటనపై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్ఐఓ రాజ శేఖర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నేతలు వినతి ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తులసి రెడ్డి అనే విద్యార్థి కళాశాల హాస్టల్ లో ఆత్మ హత్య చేసుకున్నాడని, కొన ఊపిరితో ఉన్న తులసి రెడ్డిని రుయా ఆసుపత్రిలో చేర్పించి యాజమాన్యం పత్తా లేకుండా పోయారని, విద్యార్థి స్నేహితులే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థి మృతికి గల కారణలు బహిర్గతం చేయకుండా కళాశాల యాజమాన్యం విద్యార్థి కుటుంబానికి 11 లక్ష ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం వెనక ఏదో కుట్ర జరిగిందని వాపోయారు. విద్యార్థి మృతి సంఘటనపై ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీని మానవ హక్కుల సంఘం కమిషన్ ను కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, నర్సన్న, అనిత, లక్ష్మి, నాయకులు షేక్ష, ప్రవంతి ఉన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు డాక్టర్ సంధ్యా పిలుపు



**గుడిపాల, మేజర్ న్యూస్:** లెప్రసీ (స్పర్శ కుష్టు వ్యాధి) అవగాహన ప్రచార పక్షోత్సవాల సందర్భంగా గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ కుష్టు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న చికిత్సలు పొందితే శాశ్వతంగా నయం అవుతుందని ఆమె తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించగా, వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూర్యనారాయణ, విజయ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా ప్రజల్లో కుష్టు వ్యాధిపై భయాలను తొలగించి, అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## 1న కేంద్ర బడ్జెట్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించండి

**– బిజెపి నేత చిట్టిబాబు కొల్లా**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా 9వ సారి కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. అంత్యోదయ అనుసరణీయ అంశాల కేంద్రీకృతం కాబోయే ఈ సంవత్సరపు కేంద్ర బడ్జెట్ ను ప్రత్యక్ష ప్రసార సాధనాల ద్వారా ప్రజలందరూ వీక్షించాలని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఓ ప్రకటన లో ప్రజలను కోరారు.ఈ బడ్జెట్ రాబోయే 25 ఏళ్ల అభివృద్ధికి బలమైన పునాదని,2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చేదిద్దడమే లక్ష్యంగా వికసిత భారత్ దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తూ ఉందని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా తెలిపారు.ఈ బడ్జెట్ దేశ భవిష్యత్తును నిర్ణయించి , భారత్ ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లే విధంగా , ప్రజల అభివృద్ధి, దేశ రక్షణ భద్రత , దేశ హితమే లక్ష్యంగా రూపకల్పన చేస్తారు, కావున మేధావులు, వ్యాపారవేత్తలు, యువకులు, మహిళలు, రైతులు, విద్యార్థులు, జాతీయవాదులు తప్పనిసరిగా బడ్జెట్ ప్రసారాన్ని వీక్షించి, విశ్వ గురువు భారత్ రాబోయే 25 ఏళ్లలో సాధించే లక్ష్యాల గురించి ప్రజలందరికీ తెలియజేయాలని కోరడమైనదని తెలిపారు.

## ప్రజల కోసం కష్టపడే వ్యక్తి చెవిరెడ్డి

**– పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 226 రోజులు తర్వాత అక్రమ మద్యం కేసులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడం సంతోషకరమని మండల పార్టీ అధ్యక్షులు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శంగా ఉన్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. దాదాపు 256 రోజులు జైల్లో పెట్టి వేధించడం కూటమి ప్రభుత్వానికి పతనానికి నాంది అని ఆయన వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, ఆయనపై పెట్టిన తప్పుడు కేసులు ఎప్పటికైనా వీగిపోతాయని ఆయన తెలిపారు. తనకొచ్చు ఆదాయంలో ప్రజల కోసం 90 శాతం ఖర్చు చేయడం ఒక చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికే చెల్లిందన్నారు. అలాంటి నాయకుడు తప్పు చేశాడని నిరూపించడం అసాధ్యమన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రల చేసిన ఎన్ని రోజులు జైల్లో పెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు భయపడరని ఆయన వెల్లడించారు. బాస్ ఇస్ బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. చంద్రగిరిలో కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలకు ఇక పోరాటాలకు దిగుతామని ఆయన వెల్లడించారు.

## పీజీ తొలి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో పలు పీజీ కోర్సులకు చెందిన మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల డీన్ ఆచార్య సురేంద్ర బాబు, నియంత్రణాధికారి డాక్టర్ రాజ మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎంఏ, ఎమ్మెస్సీలోని పలు విభాగాలకు చెందిన ఫలితాలు శుక్రవారం విడుదల చేశామని, ఫలితాల కోసం విద్యార్థులు మనబడి వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

## ఇచ్చిన హామీల అమలు చేయాలి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఎస్టియు మండలశాఖ శుక్రవారం తహసిల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం దశల వారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది.ఇందులో భాగంగా ఎస్ టియు మండల నాయకులు మాట్లాతూ జీవన వ్యయం నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, మా న్యాయమైన డిమాండ్ల అమలు అత్యవసరమైంది అని అన్నారు. మా న్యాయమైన డిమాండ్లును వెంటనే అమలు చేయాలని అన్నారు. వెంటనే 12వ వేతన సవరణ సంఘంను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలి.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు పే స్లిప్పులో చూపించి వెంటనే చెల్లించాలి.సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ మెమో నెం.57 మేరకు 2004 సెప్టెంబర్బ 1కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు ఇతర శాఖల ఉద్యోగులకు ఓ.పి.ఎస్ ను తక్షణమే అమలు చేయాలి. ఈ వినతిని సంబంధిత ఉన్నతాధికారులు ప్రభుత్వానికి పంపించి, మా సమస్యల పరిష్కారానికి సహకరించగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్ నాయుడు,రవి, అశోక్, వెంకట్ కుమార్, సుబ్రమణ్యం శెట్టి, మహిళా అధ్యక్షురాలు భార్గవంజలి,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. ఉమాపతి, వీరభద్ర ఎస్టియు మండల శాఖ సభ్యులు, శాంతిపురం మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ హెల్పర్లకు ఫుడ్ ఫోర్టిఫికేషన్‌పై శిక్షణ

**యర్రావారి పాలెం,(చిన్నగొట్టిగల్లు), మేజర్‌న్యూస్:** అంగన్వాడీ హెల్పర్లకు ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చిన్నగొట్టిగల్లు మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ సుహాసిని తెలిపారు. చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చిన్నగొట్టిగల్లు మండలంలో గల అంగన్వాడీ హెల్పర్లకు విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ (టాటా ట్రస్ట్) ఆధ్వర్యంలో ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్, ఫోర్టిఫైడ్ ఆయిల్ అయోడిసిన్ సాల్ట్, ఫోర్టిఫైడ్ మిల్క్ వాడకంపై విస్తృత అవగాహన కల్పించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12, విటమిన్ ఏ అండ్ డి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జె. రామకృష్ణ మాట్లాడుతూ బలవర్ధకమైన ఆహారం ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. ఫోర్టిఫైడ్ ఫుడ్స్ రైస్, ఆయిల్, సాల్ట్, మిల్క్, ఆహార పదార్థాలు ఎఫ్ లోగో ఉన్నవి వినియోగించాలని కోరారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులలో చైతన్యం తీసుకురావాలని హెల్పర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ లు పాల్గొన్నారు.



# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా ఆగస్త్య విద్యాచల్ అకాడమీ శిక్షణ ఇవ్వనుంది.



ఆధునిక, శాస్త్రీయ శిక్షణా కేంద్రంగా అగస్త్య విద్యాచల్ అకాడమీకి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. డిఐఇటిలు, బ్లాక్ రిసోర్స్ సెంటర్లు, లైవ్ ఇంట్రాక్షన్ కోసం టూ వే బ్రాడ్ కాస్ట్ స్టూడియోలతో అత్యాధునిక ఏర్పాట్లు ఈ టీచర్ ట్రైనింగ్ సెంటర్లో చేశారు. అకాడమీలోని శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ట్రైనింగ్ సెంటరుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసు కున్నారు. దీంతో పాటు అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10కోట్ల వ్యయం తో అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మించేలా ప్రణాళికలను సిద్ధం చేసింది ఆగస్త్య అకాడెమీ సెంటర్. ప్రస్తుతం 240 మందికి అకాడెమిషన్ ఫెసిలిటీ కల్పిస్తుండగా... దీన్ని మరింత విస్తరిస్తూ ఆగస్త్యవిద్యాచల్ అకాడెమీ నిర్మాణా లు చేపట్టింది. ఇదే ప్రాంగణంలో రూ.2కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్ కు సీఎం శంకుస్థాపన చేశారు.మల్టీ మీడియా ఎక్స్ పీరియన్స్ కలిగించేలా విజిటర్స్ సెంటర్ రూపకల్పన చేసినట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

**ట్రైనింగ్ పరిశీలన... విద్యార్థులతో ముఖాముఖి....** ట్రైనింగ్ తీసుకుంటున్న టీచర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పలకరించారు. రకరకాల కిట్లతో టీచర్ ట్రైనింగ్ ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధన ఏ విధంగా చేయాలనే అంశంపై శిక్షణ తీసుకుంటున్నట్టు సీఎంకు టీచర్లు వివరించారు. ఆ తర్వాత అలాగే ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ లోని ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతికాంశాల పై అందిస్తున్న శిక్షణపై వీడియో ప్రదర్శనను విద్యార్థుల మధ్యలో కూర్చొని ముఖ్య




మంత్రి చూశారు. విద్యార్థులతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సంస్థ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్‌తో నాకు 25 ఏళ్ల నుంచి పరిచయం. మంచి ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభిస్తానని నాతో చెప్పారు. నేను అంగీకరించాను. 25 ఏళ్లుగా ఈ అకాడమీని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఇండియాలో ప్రముఖసెంటరుగా పేరు తెచ్చుకుంది. స్వచ్ఛ మైన వాతావరణంలో ఈ అకాడెమీ ఏర్పాటైంది. ఈ అకాడెమీలో చేపడుతున్న విధానాలే ఏపీ ఫ్యూచర్ విధానాలు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణా మాలను అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను... ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతు న్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

**భవిష్యత్ ఎలా ఉండబోతోందో విద్యార్థులు అంచనా వేయాలి...** విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి... భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో భవిష్యత్ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్ భారత దేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచు కోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు... ప్రభుత్వం అందిస్తు న్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి. విద్యుత్‌కొనుగోళ్లు ఛార్జీలు తగ్గించగలిగాం. కుప్పాన్ని ప్రయోగశాలగా చేస్తా ను. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలను తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లను తెచ్చాం... నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటు న్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడెమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు.

# టీటీడీ ఛైర్మన్‌ను కలిసిన నేటి దినపత్రిక సూర్య ఛైర్మన్ నూకారపు సూర్యప్రకాష్ రావు

(మొదటిపేజీ తరువాయి)

తన కార్యకలాపాలను తిరుమలకే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించడం చాలా గర్వ కారణమని ఆయన కొనియాడారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అనేకమంది భక్తులకు ఎంతో బాధ్యతతో ఆయన వ్యవహరిస్తున్న తీరు చాలా ఉన్నతమైనదని కొనియాడారు. టీటీడీ తన సేవలను మరింతగా విస్తృతం చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య ప్రతినిధులు బ్రాంచ్ మేనేజర్‌లు పాల్గొన్నారు.



## కనబడుట లేదు



పేరు : నిండలి రాధాకృష్ణ
తండ్రి : నిండలి రఘురామయ్య
వయస్సు : 36 సంవత్సరాలు
ఊరు : వల్లిపేడు గ్రామం, చిల్లకూరు (మం) ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా

ఈ యువకుడు 05-08-2025 నుంచి కనబడుట లేదు. ఈ ఫొటోలోని యువకుడు ఎవరికైనా కనబడినట్లయితే కింద ఇచ్చిన నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. సంప్రదించగలరు : 9949406507. సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

# లడ్డులో కల్తీ నెయ్యిపై సిట్ ఛార్జ్‌షీట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి పవిత్రమైన లడ్డు తయా రీలో కల్తీ నెయ్యి ఉన్నట్లు సిట్ బృందం ఛార్జ్‌షీట్‌లో స్పష్టం చేసిందని, కానీ అందులో క్లీన్ చిట్ అంటూ శ్రీవారి భక్తులను వైసిపి అండుకో మోసం చేస్తున్నారని, భక్తులు మనోభావాలు దెబ్బతీసేలా వైసిపి అవాస్తవ ప్రకటనలు చేస్తూ టిటిడి పవిత్రతను భ్రష్టు పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మీ, నరేష్‌కుమార్, డాలర్స్ దివాకర్ రెడ్డి, దర్శన్‌తో కలసి ఆయన మాట్లాడారు. నెయ్యి కల్తీ జరగలేదని చెప్పడం వాస్తవం కాదని, సిట్ ఛార్జ్‌షీట్‌లోనే కల్తీ జరిగిందని స్పష్టంగా నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో అప్పటి వైసిపి నిబంధనలు ఉల్లంఘించిందని, పార్టీలోని కొంతమంది లాభం చేకూర్చే విధంగా ఈ నిబంధనలు మార్చారన్నారు. నాణ్యమైన నెయ్యిని సరఫరా చేసే సరైన సామర్థ్యంలేని సంస్థలకు నెయ్యి టెండర్ల ను అప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ. 250 కోట్ల రూపాయలతో 60లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు జరిగింద న్నారు. ఈ నెయ్యిని పరీక్షించిన ఎన్ డిడిబి అందులో జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కల్తీ నెయ్యి కొనుగోలు చేసి 20లక్షల లడ్డూలను తయారుచేసి విక్రయించారని మండిపడ్డారు. భోలే బాబా సమస్త కు ఒక్క ఆవు కూడా లేకుండా చుక్క నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యిని కొనుగోలు చేసేందుకు టెండర్ల వేయించారని, ఇది పూర్తిగా అవాస్తవమని నెయ్యి తయారీలో వాడిన కొన్ని రసాయనాలు అత్యంత ప్రమాదకరమై నవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేయడం ద్వారా తిరుమల క్షేత్ర పవిత్రతకు తీవ్రమైన భంగం కలిగించారని పేర్కొన్నారు. కమిషన్ల కోసమే కొన్ని డైరీలను ఎంపిక చేశారని, హైందవ సమాజాన్ని నాశనం చేయడానికి కొందరు మూర్ఖులు ప్రయత్నిస్తున్నారన్నారు. గత 5 ఏళ్లలో హిందూ దేవుళ్ళను, హిందూ సమాజాన్ని హేళన చేశారని, వారంతా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యిపై క్లీన్ చిట్ వచ్చిందని ప్రచారం చేయడం వాస్తవాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. వైసిపి నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. భోలే బాబాను కమిషన్ల కోసమే వైసీపీ ఎంచుకుందని మండిపడ్డారు. చేసిందంతా చేసి తమకేమీ తెలియదని కరుణాకర్ రెడ్డి మృత్యుంజయ యాగం చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రాణంపై అంత భయం ఉంటే ఎందుకు తప్పు చేశావని ఆయన ప్రశ్నించారు. ఇంత జరిగినా వైసీపీ వాళ్లకు బుద్ధి రాలేదని మండిపడ్డారు. దుర్మార్గుల నుంచి శ్రీవారిని ఆలయాన్ని హిందూ సమాజం కాపాడుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. నెయ్యి నాణ్యతపై తుది నిజాలు వెలుగులోకి రావాలంటే మైక్రో డీఎన్ఏ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొంతమంది ఖాతాల్లోకి వెళ్లిన కోట్ల రూపాయల లావాదేవీలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని సిట్‌ను కోరారు. బ్యాంక్ ఖాతాలలో కోట్ల రూపాయలు జమ కావడం వాస్తవమా కాదా, బినామీల వెనుక అసలు పెద్దలు ఎవరో నిగ్గుతేల్చాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని, టిటిడి పవిత్రతను కాపాడేందుకు ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# కృష్ణా జలాలకు సీఎం చంద్రబాబు నాయుడు జలహారతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణ నడి బొడ్డున ఉన్న కుప్పం చెరువులో ఇటీవల చేరిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం జల హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి వస్తున్న నేపథ్యంలో కుప్పం పట్టణ నడిబొడ్డులో ఉన్న కుప్పం చెరువు కూడా కృష్ణా జలాలతో నిండి మరువ ప్రవహి స్తుంది. పూర్తిగా జలకల సంత రించుకున్న చెరువుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతి నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ముని రత్నం, పిఎంకె ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## ఘనంగా వీఆర్వో బాబు పదవీ విరమణ

**– పిచ్చాటూరు రెవెన్యూ కార్యాలయంలో ఘన సన్మానం**

**బి ఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలం కారూరు రెవెన్యూ పరిధిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించిన వీఆర్వో బాబు పదవి విరమణ కార్యక్రమం స్థానిక పిచ్చాటూరు రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ప్రజా పరిపాలనలో నిబద్ధతతో సేవలందిస్తూ, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే అధికారిగా గుర్తింపు పొందిన బాబు పదవి విరమణ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు ఆప్యాయంగా అభినందనలు తెలిపారు.తాహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సన్మానంఈ సందర్భంగా తహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం వీఆర్వో బాబుకు పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విధుల్లో బాధ్యత, క్రమశిక్షణతో పనిచేసిన తీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, బాబు కుటుంబ సభ్యులు, పాల్గొనారు.

## ఉపాధి పనిలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం భారతజాతినీ అవమానించడమే



**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మండలం లో పాత ఉపాధి హామీ చట్టాన్ని రక్షణకై ఫిబ్రవరి రెండో తేదీ సోమవారం జరిగే ఎంపీడీవో ఆఫీసుల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాలలో కదూరు నల్లటూరు తాగేలి కంచరపాలెం విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వి జి రామ్ జి ఉపాధి హామీ పథకంలో ఆచరణలో పేద కూలీలకు తీవ్రమైన ఇబ్బందులను గురి చేసే అంశాలు గతంలో కేంద్ర ప్రభుత్వమిస్తున్న నిధులను 60 శాతమే ఇస్తామనడం మిగతా 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాన్ని భరించాలన్నడం,పాత చట్టంలో ఉపాధిలో మనుషులే పని చేయాలని నిబంధన ఉండగా కొత్త చట్టంలో దాన్ని తొలగించడం చాలా దుర్మార్గమని చిన్నిరాజు అభిప్రాయపడ్డారు. సత్యవేడునియోజకవర్గ ఏఐటియూసి కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో తేదీ వరదయ్యపాలెం ఎంపీడీవో ఆఫీస్ వద్ద జరిగే ధర్నా పోరాట కార్యక్రమానికి ఉపాధి కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి కార్మిక సంఘం ద్వారా కార్మికుల అందరం వ్యవసాయ కూలీలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని ఈ సందర్భంగా చంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దిలీప్, మంగమ్మ మర్రి అయ్యా పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొనడం జరిగింది.

## తిరుమల పవిత్రతను కాపాడుదాం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి పవిత్రతను ప్రతిష్టను మరింత రెట్టింపుతో కాపాడాలని వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉదయ వంశీ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పద్మావతి పురంలో శ్రీనివాస ప్రసాద నిందా పాప పరిహార హోమం నిర్వహించారు. హోమంలో పాల్గొన్న ఉదయ వంశీ భూమునను దుశ్శాలువతో సత్కరించి, తిరుమలను కాపాడాలంటూ తిరుమల గిరుల చిత్రపటాన్ని బహుకరించారు. కేవలం మీ ఒకరే విశ్వక్సేనుడిలా తిరుమల పవిత్రతను కాపాడగలరని వంశీ అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలియుగ దైవం శ్రీవారిని పావుగా చేసి రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రా రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పసుపులేటి సురేష్, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ మల్లం రవికుమార్ రెడ్డి, సోషియల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బాలాజీ 37వ వార్డు అధ్యక్షుడు, చందూ, నాని పాల్గొన్నారు.



## ముగిసిన పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ : ఓవరాల్ ఛాంపియన్స్ విశాఖ, కృష్ణా




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా గత మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఘనంగా ముగిసింది. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ పద్మారావు హాజరై విజేతలకు బహుమతులు, ధృవీకణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని క్రీడాస్ఫూర్తితో పాల్గొనే ప్రతి ఒక్కరూ విజేతలేనని తెలిపారు. బాలుర విభాగంలో జరిగిన పోటీలలో విశాఖపట్నం రీజియన్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్స్ షిప్పు గెలుచుకున్నారు. అలాగే బాలుర విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్షిప్పు విశాఖకు చెందిన విద్యార్థి త్రినాథ్ కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో ఓవరాల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ చాంఫియన్ షిప్పు క్రిష్ణా జిల్లా విద్యార్థినులు కైవసం చేసుకున్నారు. వ్యక్తిగత విభాగంలో కడపకు చెందిన విద్యార్థిని భావ్య సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణారావు, ప్రిన్సిపాళ్లు ఉషాదేవి, డాక్టర్ ద్వారకనాథెడ్డి, ఎస్వీ కుమార్, ఎస్ శ్రీనివాసులు, ఎస్వీయూ పీడీ డాక్టర్ ఎం శివశంకర్రెడ్డి, హరిప్రసాద్, రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులు, 100 మంది పీడీలు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలని కలిసిన శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నేతలు

**– ఉపాధి హామీ పథకం అమలకు ఉద్యమాలు చేయండి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం నకు తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు.విజయవాడ ఆంధ్ర రత్న భవనంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేంనకు తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు. షర్మిలా రెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నీరుగారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి కొత్త పథకం ఎదీ గ్రామ్ జీ పథకం వల్ల నిరుపేదలకు తీరని అన్యాయం జరుగుతుందని, రాబోవు రోజుల్లో ఆ పథకంపై నిరసన తెలుపుతూ జిల్లాల పర్యటన కార్యక్రమంతో ప్రజలకు చేరువై ఉపాధి హామీ పథకం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల హరి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్య ప్రమాణలు లేకుండా కాలేజీ నిర్వహణ

**– విద్యాలయ పేరుతో అద్దె బిల్డింగ్ లో హాస్టల్ నిర్వహణ**

**– వెంటనే బ్లిస్ కాలేజీ విద్యాలయ అనుమతి రద్దు చేయాలి : ఏపీ స్టూడెంట్ జేఏసీ డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పాటించకుండా వ్యవహరిస్తున్న బ్లిస్ నర్సింగ్, విద్యాలయ బీఈడీ కళాశాలను అనుమతి రద్దు చేయాలని ఏపీ స్టూడెంట్ జేఏసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. కాటన్ మిల్లు దగ్గర విద్య ప్రమాణాలు పాటించని బ్లిస్ నర్సింగ్ కళాశాల వద్ద శుక్రవారం విద్యార్థి సంఘాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా అద్దె బిల్డింగ్ లో విద్యాలయ పేర్లతో హాస్టల్ నిర్వహిస్తూ విద్యార్థులకు సరైన సదుపాయాలు లేని బ్లిస్ యాజమాన్యం అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోయినప్పటికీ విద్యాలయ బీఈడీ కాలేజీ యాజమాన్యం సరర్టిఫికెట్స్ ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆయా యూనివర్సిటీ అధికారులుపై చర్యలు తీసుకొని గుర్తింపు లేని ప్రదేశాలలో నడుపుతున్న ఈ కాలేజీ లను రద్దు చేసి విద్యా హక్కు చట్టాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. కేవలం దనర్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ కాలేజీపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎం జె ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుధాకర్ మాదిగ, గిరిజన జన సమాజ్ అధ్యక్షులు మహేంద్ర నాయక్, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు తిరుమలేష్, ఎపి స్టూడెంట్స్ జెఏసి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జ్యోతి ప్రకాష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ చిత్తురు జిల్లా,కుప్పం రెవిన్యూ డివిజన్ కుప్పం నియోజకవర్గం పరిధిలోని ఇ.సి.డి.యస్. ప్రాజెక్ట్ శాంతిపురం పరిధిలో ఖాళీగా ఉన్న 3 అంగన్వాడీ కార్యకర్త పోస్టుల మరియు 64 హెల్పర్ పోస్టుల ఖాళీ స్థానాలు భర్తీ చేయుటకు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు.శాంతిపురం మండలం లోని 1 అంగన్వాడీ కార్యకర్త,28 అంగన్వాడీ హెల్పర్, రామకుప్పం మండలం లోని 2 అంగన్వాడీ కార్యకర్తలు,35 అంగన్వాడీ హెల్పర్ ఖాళీలు ఉన్నట్టు, అంగన్వాడీ కేంద్ర / గ్రామ / వార్డు పరిధిలో నున్న ఆసక్తిగల స్థానిక 10 వ తరగతి పాస్ అయిన వివాహిత మహిళలు నిర్దేశిత రోస్టర్ ననుసరించి తేది. ఫిబ్రవరి 02వ తేదీ నుంచి స్థానిక సి.డి.పి.ఓ. శాంతిపురం కార్యాలయము నందు లభించే దరఖాస్తును తీసుకొని పుర్తి చేసి అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రములను జతచేసి ఫిబ్రవరి 09వ తేదీ సాయంత్రం 5.00 గం. లో గా ఇ.సి.డీ.యస్ ప్రాజెక్ట్ శాంతిపురం కార్యాలయము నందు సమర్పించాలని తెలిపారు.నిర్ణీత సమయం తరువాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించ బడవు అని ఇతర వివరముల కొరకు సి.డి.పి.ఓ. కల్పన ను సంప్రదించాలి శాంతిపురం కార్యాలయం లో సంబంధించాలని తెలిపారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: మన భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి, సత్యం, అహింస, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, అంటరానితనం, అనేక సిద్ధాంతాల మీద పోరాటం చేసి, బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి చేసి మన భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతో కృషి చేసి గొప్ప చరిత్ర కలిగినటువంటి వ్యక్తి మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా నాయకులు తెలుపుతూ ప్రతి ఒక్కరు కూడా న్యాయమార్గంలో నడిచే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, హరి, చందు, జానీ, రాజా, భాను, సూరిబాబు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం. శ్రీకాళహస్తి మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్టియు రాష్ట్ర శాఖ ఆదేశాలు మేరకు ఎస్టియు శ్రీకాళహస్తి మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దారులకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుణశేఖర్ ప్రధాన కార్యదర్శి వి మధు ., జిల్లా అధ్యక్షులు వూడి సుధాకర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి. హరికృష్ణ యాదవ్, జిల్లా ఆదనపు ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, జిల్లా ఉపాధ్యక్షులు తొండు కృష్ణయ్య ,శ్రీకాళహస్తి డివిజనల్ కన్వీనర్ సురగాని. నాగూర్ పాల్గొని, ఉపాధ్యాయులు సమస్యలను తహసీల్దార్ కి వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్టియు నాయకులు శివ కుమార్, మోహన్, దామోదరం, స్టాలిన్, రమణయ్య ,శ్రీనివాసులు, హరినాధ రెడ్డి , శ్రీహరి, చంద్రశేఖర్ ,ధన కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు కోరారు. సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## 108 మంది సీడ్ కాపిటల్ పై శిక్షణా తరగతులు..



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న వెలుగు ఆఫీసు నందు ఏపి యం , ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం 108 మంది వివో ఏలకు లబ్దిదారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా ఏ జియం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పొదుపు మహిళలు ఆహార పదార్థాలకు సంబందించిన ఉత్పత్తులను చేసే వారికి 108 మందికి సీడ్ క్యాపిటల్ అమౌంట్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ సభ్యులకు 40 వేలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. దీనికి సంబందించిన వడ్డీ సిక్స్ పర్సంటేజీ ఉంటుందని తెలిపారు. సబ్సిడి లోన్లు ఇప్పించి మహిళాలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి" చంద్రబాబు, సిసిలు ,, సిఆర్పీలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు అభినందనలు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ప్రతిభ చాటిన టీటీడీకి చెందిన పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినిలు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పద్మావతమ్మ అభినందించారు. ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా మూడు రోజులు పాటు క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన పోటీలలో షాట్ పుట్ లో ఎం.సహస్ర చౌదరి స్టేట్ లో మొదటి స్థానం, 100 మీటర్లు పరుగులో కే అశ్విని రెండవ స్థానం, ఖో-ఖో 2వ స్థానం, వాలీబాల్ రన్నర్ అప్, బ్యాడ్మింటన్ (సింగిల్స్ లో కే స్వేత రాధిత 3వ స్థానం సాధించడం కళాశాలకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఇందులో ప్రిన్సిపల్ వై ద్వారకానాథ్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అజయ్ మృతి పై సీఎండి న్యాయ విచారణ జరపాలి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం కోబాకు పంచాయతీ కుప్పయ్య కండ్రిగ హరిజన వాడలో ఎలక్ట్రికల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల డిగ్రీ చదువుతున్న విద్యార్థి అజయ్ మృతి పై సీఎండి న్యాయ విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అజయ్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది ఎలక్ట్రికల్ అధికారులు నిర్లక్ష్యం నిలువెత్తున ఉందని ఈ ట్రాన్స్ఫర్ కి సేఫ్టీ ప్రకాశన్ ఎందుకు పెట్టలేదని మనిషికి తగిలంతా దగ్గరలో పెట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సిఎండి గారు స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు శివకుమార్, గోపి, చారులత తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్. ఇటీవల రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎస్.ఓ.ఆర్ పై వచ్చిన పలు అవినీతి ఆరోపణలు మరియు వివాదాల నేపథ్యంలో, ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సేవల వేగం, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి క్రయవిక్రయాలలో అవకతవకలకు తావులేకుండా, ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సబ్ రిజిస్టర్ శాఖ అందిస్తున్న మార్కెట్ విలువ ధ్రువపత్రాలు మరియు భార రహిత ధ్రువపత్రాలు జారీ విషయంలో ఆలస్యం అవుతున్నాయని ఫిర్యాదులు అందాయి అని వాటిపై కూడా సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ప్రజలకు సాధ్యమైనంతవరకు రిజిస్టర్ చేసిన పత్రాలను అదే రోజున ప్రజలకు తిరిగి అందించాలి అని పత్రాల ప్రాసెసింగ్ ఆలస్యం కాకుండా చేయాలని, సేవల అందజేతను వేగవంతం చేయాలి అని తెలిపారు. ప్రజలకు అందించే సేవలలో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా సిస్టమ్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు అవినీతి రహిత, పారదర్శక, నిరంతరాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గత కొంతకాలంగా ఈ కార్యాలయంపై వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణించి, అవసరమైన ప్రక్షాళన చర్యలు చేపట్టిందని తెలిపారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బందిపై సస్పెన్షన్ చర్యలు కూడా తీసుకున్నట్టు వెల్లడించారు. ఇకపై భవిష్యత్తులో ఇటువంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా, ప్రజలకు అనుకూలమైన, సులభతరమైన విధానాలతో మెరుగైన సదుపాయాలు, మంచి వాతావరణంలో సేవలు అందించాలన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి సూచించామని తెలిపారు.

## మహాత్మునికి నివాళులు



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** మండలం స్థానిక పరిధిలో బోడిపాటి వారి పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి గాంధీ వర్ధంతి సందర్భంగా విద్యావేత్త డాక్టర్ టి. రఘునాథ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ బాల్యం నుంచే దేశభక్తి, సంఘసంస్కరణ అలవర్చుకున్నారు .అలాగే ఉన్నత విద్య కోసం లండన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పర్యటిస్తూ అక్కడున్న వర్ణబేదాన్ని గమనించి అక్కడ నుంచి తారతమ్య భేదం మనుషుల మధ్య ఉండరాదని స్వతంత్ర భావాలను నమ్మి ముందడుగు వేశారు. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తన జీవితాంతం కట్టుబడ్డారు .చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు ,ఇంకా మద్యం, మాంసం, పర స్త్రీ వ్యామోహం వంటి వ్యసనాలకు గురికాకుండా జీవించాలని గౌతమ బుద్ధుడు చెప్పినట్లుగా అహింసా మార్గంలో నడవాలని స్వాతంత్రోద్యమ సంగ్రామంలో ప్రతి సందర్భంలోనూ ప్రజలకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.రవి శేఖర్ , విద్యార్థులు పాల్గొని పూలమాలలు వేసి మహాత్మా గాంధీ అమర్ హై అంటూ నివాళులు అర్పించారు.

## ఏపీసీసీ అధ్యక్షురాలుని కలిసిన డిసిసి అధ్యక్షుడు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలనుజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి రమేష్ బాబు కలిశారు. విజ యవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలాను మర్యాదపూర్వకంగా కలిసి చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను గురించి వివరించినట్లు రమేష్ చెప్పారు. డిసిసి అధ్యక్షుడు తో పాటు చంద్రగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఐరాల లోకేష్ రెడ్డి ఉన్నారు.



## సామూహిక ఎలుకలు నివారణ లక్ష్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** రైతులు పంట పొలాల్లో ఎలుకలను సామూహికంగా నివారించినప్పుడే వరి పైరు సురక్షితంగా ఉంటుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏడీఏ రమేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఊరందూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకలు నివారణ కార్యక్రమం రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో ఎలుకలు నివారణ తగ్గించుటకు బ్రోమో డయోలిన్ 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఎర తయారీకి అవసరమైన నూకలు, నూనె అయ్యే ఖర్చులను రైతులే భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రరెడ్డి, వి ఏ ఏ లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న తిరుమలలో మాఘ పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమలలో ఫిబ్రవరి 1న మాఘ పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ఆరోజు రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్పస్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## మాజీ సర్పంచ్ వెంకటరత్నం మృతికి ఎమ్మెల్యే నివాళులు

**పలమనేరు మేజర్ న్యూస్:** రూరల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి, కొలమాసన పల్లి మాజీ సర్పంచ్ వెంకటరత్నం మృతికి శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి నివాళులర్పించారు. ఆ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందిన వెంకటరత్నం భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలుగుదేశం పార్టీకి వెంకటరత్నం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. నిస్వార్థ ప్రజా సేవకుడిగా మండలంలో ఆయన సేవలు చిరస్మరణీయమని ఓ మంచి నాయకున్ని పార్టీ కోల్పోయిందని



ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలకు గాను భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి నివాళులు తెలియజేశారు. ఇలా ఉండగా ఈరోజు పలమనేరు పట్టణంలో జరిగిన కల్తీ నెయ్యి నిరసన కార్యక్రమంలో సైతం ఆయన ఉత్సాహంగా పాల్గొని పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలిచారని ఓ మంచి నాయకున్ని కోల్పోవడం చాలా దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకట మునిరెడ్డి, నాయకులు జగదీష్ నాయుడు, సెల్వరాజ్, స్వతంత్ర బాబు, మంజులా రెడ్డి, సాంబ, రామదాసు, సెల్వరాజు, తిప్పయ్య, మురళి, లతోపాటు కొలమాసనపల్లి పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో అవినీతి రహిత సేవే హ్యూమన్ రైట్స్ లక్ష్యం

**జాతీయ అధ్యక్షులు డాక్టర్ షేక్ జిలాని భాష**

**హ్యూమన్ రైట్స్ ప్రతినిధులుగా పలువురు నియామకం**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** అంకితభావంతో అవినీతి రహిత సేవే లక్ష్యంగా హ్యూమన్ రైట్స్ పనిచేస్తోందని ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ షేక్ జిలాని భాషా పేర్కొన్నారు. శుక్రవారం చిట్టమూరు మండలం ఆరూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు సామాజిక కార్యకర్తలను హ్యూమన్ రైట్స్ సభ్యులుగా ఎంపిక చేసి,గుర్తింపు కార్డులు పంపిణీ చేసి, సన్మానించారు. ఏపి హ్యూమన్ రైట్స్ మహిళా అధ్యక్షురాలిగా నాయుడుపేట అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కృష్ణవేణి,తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్‌గా కోట అమ్మ ఫౌండర్ స్వప్న,తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ మహిళా కార్యదర్శిగా షేక్ పర్వీన్ లను ఎంపిక చేసినట్లు ప్రకటించిన జిలానీ భాషా వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి, సత్కరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ రామ్మోహన్ పర్వీన్ మాట్లాడుతూ సామాజిక స్పృహ,పేదల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వారిని గుర్తించి,సన్మానించుకోవడం అభినందనీయమన్నారు.పేదలకు అందుబాటులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరి,షేక్ రంతుల్లా,ఆశా శ్రీనివాసులు పాల్గొన్నారు.



## గాంధీ సిద్ధాంతాలే దేశానికి గొప్ప పునాది

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహం అనే మూడు గొప్ప సిద్ధాంతాలే మన దేశానికి పునాది, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆర్జికంగా తీసుకుని జీవితాన్ని మలుచుకోవాలని విసి ఉమ అన్నారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని గాంధీ స్క్వేర్ లోని గాంధీ విగ్రహానికి పద్మావతి మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ వి ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్ ఉష ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన ప్రతికగా మహిళా వర్సిటీలో గాంధీ స్క్వేర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫ్ ఆర్.ఉష మాట్లాడుతూ గాంధీ మార్గంలో నడుస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఉన్నత విద్య సంస్థలలో హరిత ఆవిష్కరణలు వాణిజ్యీకరణకు న్యాయపరమైన రూపురేఖలు విధానాలు అడ్డంకులు, వ్యూహాలు విశ్లేషణ అనే అంశంపై రెండు రోజులు పాటు నిర్వహించిన వర్క్‌షాప్ ముగిసింది. పద్మావతి మహిళా వర్సిటీ పీఎం ఉషా ఇంటర్నేషనల్ మ్యాచింగ్ గ్రాంట్ ప్రాజెక్టు పరిశోధనకుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి విబిటీ ప్రొఫెసర్ శివరామమూర్తి పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన ప్యానల్ చర్చల్లో విఐటి ప్రొఫెసర్లు జె.సూర్యకుమార్, డా.ఎస్.ఉష, శివరామమూర్తి, సి.రాజశేఖరన్ పాల్గొని ఆంధ్రప్రదేశ్‌లోని ఉన్నత విద్యా సంస్థల్లో స్థిరమైన వాణిజ్యీకరణ మార్గాలపై ఉత్తమ విధానాలను చర్చించారు. మధ్యాహ్నం న్యాయ విధాన పరమైన రూపరేఖలు -కార్యాచరణ రోడ్‌మ్యాప్ అనే అంశంపై ప్రొఫెసర్ డా.సాయిరాం భట్ జాతీయ, రాష్ట్ర స్థాయి ఆవిష్కరణ విధానాలు, ఐపీఆర్ స్టార్టప్ మార్గదర్శకాలపై ఉపన్యాసం ఇచ్చారు. చివరగా నిర్వహించిన ప్యానల్ చర్చల్లో ప్రొఫెసర్ టి.సీతాకుమారి, ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి దేవి, డా.సాయిరాం భట్, ఎయు ప్రొఫెసర్ వి.రాజ్యలక్ష్మి విధాన ముసాయిదా తయారీ, పాలసీ బ్రీఫ్ అభివృద్ధి, ఉన్నత విద్యలో న్యాయ సంస్కరణలకు కార్యాచరణాత్మక రూపరేఖపై చర్చించారు.



## అబ్దుల్ ఖదీర్‌ను పరామర్శించిన ఫటన్ ఫరీద్

**రేణిగుంట మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన రేణిగుంట వైఎస్ ఆర్సీపి ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖదీర్ ను పరామర్శించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఫటన్ ఫరీద్, రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నాగేశంశుక్రవారం ఆయన నివాసంలో కలిసి ఆయన పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.



## మోహన్ బాబుని చూసి అందరూ క్రమశిక్షణను నేర్చుకోవాలి

**విద్యార్థులు క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం చేయాలి**

**ఎంయులో ఘనంగా ఫ్రెషర్స్ డే... ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సినీ నటుడు మన విశ్వవిద్యాలయ చాన్సులర్ సినీ నటుడు మోహన్ బాబు క్రమశిక్షణ చూసి విద్యార్థులు నేర్చుకోవాలని ప్రో ఛాన్సర్ మంచు విష్ణు తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో "ఫ్రెషర్స్ డే" కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్శిటీ ఛాన్సలర్ మంచు విష్ణు హాజరైనారు. విశిష్ట అతిథిగా యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి పాల్గొన్నారు. మంచు విష్ణు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం కృషి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం యూనివర్శిటీ ఛాన్సలర్ డా.మోహన్ బాబు అని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని, నమ్మకాన్ని వమ్ముచెయ్యకుండా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విశిష్ట అతిథిగా యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ మంచు విష్ణు మీ భవిష్యత్తుకు బంగారు బాట వెయ్యాలనే ఉద్దేశంతో విదేశీ యూనివర్శిటీలతో కూడా ఒప్పందం కుదుర్చుకున్నారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 12000 మంది విద్యార్థులు, విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ డా. కె. సారధి, ఫైనాన్స్ డైరెక్టరు రవి శేఖర్, డీన్లు, ఆచార్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







## పాత విధానాన్ని అమలు చేయాలి : సిపిఎం

**పలమనేరు మేజర్‌న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం జి రామ్ జి పేరుతో కొత్త చట్టం తీసుకురావడం అన్యాయమని సిపిఎంకార్యదర్శి ఎస్. రాజా నూతన చట్టాన్ని వెంటనే ఉపసంహరించి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 18 నుంచి 21వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేసిఆందోళన చేపడతామన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.శుక్రవారం ఎస్టి కాలనీ అందు ఇంటింటికి ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిపిఎం పాత విధానాలనే అమలు చేయాలని 2005 చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అమలు చేయాలని కోరారు. పేదలకు కూలీలకు 100 రోజులు ఉపాధి హామీ పథకము ఉండడం వల్ల ఆకలి బాధలు తీరేవని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్త మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం బిజెపి పేదలను మరింత పేదలుగా మార్చడానికి ఆకలితో అలమటిస్తున్న పద్ధతులు కార్పొరేట్ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం జరిగినది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నుండి 60 శాతానికి తగ్గిచ్చడము రాష్ట్ర ప్రభుత్వాలే భారాన్ని భరించాలని 40 శాతం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వము చట్టాన్ని తెచ్చింది. దీనివలన గ్రామీణ ఉపాధి పథకం చట్టము నిర్వీర్యం చేయడానికి ఈ పథకము జరపడం జరిగినదన్నారు. కాబట్టి పాత విధానాన్ని అమలు చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జయంతి, గుర్రం సుబ్రమణి, ప్రజానాట్యమండలి ప్రతాప్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదలకు వస్త్ర, అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు వస్త్ర, అన్నదానం చేశారు. ముందుగా గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. అలాగే గాంధీ భవన్ ఆవరణలో ఆయన పేదలకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ అహింసావాదంతో దేశ స్వాతంత్రం కోసం నిరంతరం శ్రమించి స్వాతంత్ర్యాన్ని సాధించి మహాత్మా గాంధీ జాతిపితగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ప్రతి ఏటా గాంధీ వర్ధంతి జయంతి రోజుల పేదలకు తమ వంతు సేవలు చేస్తూ చేయూతనిస్తున్నామని, ఇవే కాక ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో సమాజ హితం కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం గాంధీ అందించిన సేవలను, కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్ట్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ప్రసన్నకుమార్ రెడ్డి, కార్పొరేటర్లు ఆదిలక్ష్మి, శైలజ, సీకే.రేవతి, కల్పన, రిటైర్డ్ ఇంజనీర్ భక్తవత్సలం, పార్థసారథి, బిజెపి నాయకులు కిరణ్, ట్రస్ట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## కుప్పంలో కో-వర్కింగ్ స్పేస్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం

### వెయ్యి మందికి శిక్షణ,700 మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు

**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో కో-వర్కింగ్ స్పేస్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. నవదిశ కేంద్రం పేరిట కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ ను హిందాల్కో-ఆదిత్య బిర్లా గ్రూప్-కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ భాగస్వామ్యంతో మల్టీ స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేశారు.పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ లక్ష్యంగా కో-వర్కింగ్ స్పేస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మల్టీ స్కిల్ డెవలప్ సెంటర్ ద్వారా 2500కుటుంబాలు లబ్ది పొందనున్నయని అన్నారు. 20 వేల మంది యువతకు నైపుణ్యం, సాధికారత లభించేలా కృషి చేయనున్న మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్.సీఎం చొరవతో సంబల్ పూర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ విధానంలో కుప్పంలో మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు.స్కిల్ డెవలప్మెంట్, ఇన్నోవేషన్ గేట్ వేగా స్వర్ణ నవదిశ కేంద్రం..హైస్పీడ్ ఇంటర్నెట్, ఏసీ, ప్యాంట్రీ, స్టోరేజ్ వసతులతో 50 మంది పని చేసుకునేలా కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ రూపకల్పన చేశారు. అదనంగా 40 మంది చదువుకునేలా లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశారు.దిత్య బిర్లా మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా వచ్చే మూడేళ్లల్లో 1000 మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించేలా చర్యలు, 700 మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూర్టీ, రోబోటిక్స్, మెకట్రానిక్స్, ఫ్యాషన్ టెక్నీషియన్, ఐటీ ల్యాబ్ తదితర కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్న ఆదిత్య బిర్లా మల్టీ స్కిల్ డెవలప్ సెంటర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.



## చిత్తూరులో గీత సర్కస్ ప్రారంభం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గీత సర్కస్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నగరవాసులను అలరించేందుకు గీత సర్కస్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. నిత్యం ఒత్తిడికి లోనయ్యే ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులు గీత సర్కస్‌ను తిలకించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే మురళి మోహన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ, టిడిపి నాయకులు శేషాద్రి నాయుడు, ఆనంద్, సురేష్, చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామా శీలావతి, నిర్వాహకులు లక్ష్మీపతి, దుర్గేష్ మంచారియా పాల్గొన్నారు.



## మైనర్ లైంగిక నేరం: పోక్సో కోర్టు కఠిన తీర్పు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై లైంగిక నేరానికి పాల్పడిన ముద్దాయికి చిత్తూరు పోక్సో కోర్టు కఠినశిక్ష విధించింది. గుడిపాల మండలం అనుపుకు చెందిన దిలీప్ కుమార్‌పై నమోదైన పోక్సో కేసులో నేరం రుజువుకాగా,పోక్సో స్పెషల్ జడ్జి ఎం.శంకర రావు ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. అలాగే బాధితురాలికి ప్రభుత్వం తరపున రూ.4లక్షల నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది. గుడిపాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో ఈ కేసు నమోదు కాగా, మైనర్ బాలిక స్టేట్మెంట్ ఆధారంగా పోక్సో చట్టం కింద కేసును చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి చార్జ్ షీట్‌ను పోక్సో కోర్టులో దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం ముద్దాయిపై నేరం రుజువైనట్లు కోర్టు నిర్ధారించింది. ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.మోహనకుమారి ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించగా, కోర్టు లైసన్ ఆఫీసర్ రామచంద్ర, గుడిపాల పోలీస్ స్టేషన్‌కు చెందిన కోర్ట్ కానిస్టేబుళ్లు హేమంత్ కుమార్ తదితరులు సాక్షులను కోర్టులో హాజరు పరచడంలో కీలక పాత్ర పోషించారు. మైనర్లపై జరిగే నేరాలకు కఠిన శిక్షలు తప్పవని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసినట్లు న్యాయ వర్గాలు పేర్కొన్నారు.



## ఓ బాపూ... మమ్మల్ని మన్నించు

### గాంధీ వర్ధంతిని మరచిన అధికారులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం దేశవ్యాప్తంగా అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తారు. అయితే, కొన్నిచోట్ల అధికారులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించడంలో నిర్లక్ష్యం.. వహించారా లేక మరిచారా... అనే అనుమానాలు మండల ప్రజలను తావిస్తున్నాయి.. ఇదేనా ఇక్కడి అధికారులు జాతిపితకు ఇచ్చే గౌరవమా.! శుక్రవారం గాంధీ వర్ధంతిని మండల కేంద్రమైన పెనుమూరులో ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో కానీ గాంధీజీ వర్ధంతిని జరిపినట్లు కనీసం దాఖలాలు లేవు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యభూమిక పోషించిన జాతిపిత విగ్రహాలను ఎవరూ పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది పెనుమూరు మండలంలోని ఉగ్రహణం పల్లి ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని ఏళ్లుగా జాతిపిత విగ్రహానికి కనీసం అక్కడ పరిశుభ్రతను కూడా పాటించకుండా పట్టించుకున్న దాఖలాలు కూడా కనిపించలేదు. విగ్రహానికి మెరుపులు దిద్దలేని అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారా అంటూ ప్రజలు వాపోతున్నారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జనవరి, 2026, 31వ తేది శనివారం రోజు పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్దిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. శుక్రవారం పి.డి, డిఆర్డిఏ-వెలుగు, లీడ్‌బ్యాంకు మేనేజరు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఒ, పంచాయితీ కార్యదర్శితో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ ఫిబ్రవరి,2026 1వ తేదీన పంపిణీ చేయవలసిన పెన్షన్లకు బదులుగా జనవరి, 2026 31వ తేదీన (అంటే ఒక్క రోజు ముందు) ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తం రూపాయలను జనవరి, 2026, 30వ తేదీన శుక్రవారం నాడే సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీలో ఉంచుకొని, జనవరి, 2026 31వ తారీఖున సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుట కొరకు వారి పంపిణీ ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.30 గం లకు యాప్ ఓపెన్ అయ్యాక పింఛను దారులకు పింఛన్లు పంపిణీ చేపట్టాలని సూచించారు. జనవరి, 2026 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛనుదారు ఇంటి నుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిధి దాటితే పని చేయదని, పింఛనుదారుల ఇంటివద్దనే పింఛను ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరక పోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు వారి యొక్క చరవాణికి సందేశం పంపబడుతుంది. వీరికి 02.02.2026 తేదీ మధ్యాహ్నం 2 గం.ల నుండి 5గం.ల వరకు గ్రామ/వార్డు సచివాలయంలో సంబంధిత పిఎస్ /డబ్ల్యు ఈఎస్ / డబ్ల్యూ డబ్ల్యు డి ఎస్/ డబ్ల్యు ఏఎస్ వీరికి పింఛను మొత్తాన్ని తప్పనిసరిగా పంపిణి చేయవలెను. జిల్లాలో జనవరి నెలకు సంబంధించిన 2,64,902 మంది ఫించన్ దారులకు సుమారు రూ. 113.83 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని, శనివారం అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. గత నెలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పింఛన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలన్నారు.



## రక్తదాన శిబిరం విజయవంతం

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలోని కేఎంవి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, సిర్మా ఎస్‌జిఎస్, మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ,సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సామాజిక బాధ్యతగా బ్లడ్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇండస్ట్రీస్ దోహదపడతాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయంతో నియోజకవర్గంలో ఎంప్లాయిమెంట్ పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తుపాకుల కన్నెమ్మ, మాజీ జడ్పీటీసీ పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు కట్ట వెంకట రమణ రెడ్డి, సిర్మ ఎస్ జి ఎస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పివి నరసింహారావు, కేఎంవి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ జేజీఎం మురళీ కృష్ణ, సీనియర్ మేనేజర్ మోహన్, మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు కూరాకు గోపి, పెళ్లకూరు ఎప్పై ఆదిలక్ష్మి, స్థానిక నాయకులు, స్వచ్ఛంద రక్తదాతలు, తదితరులు పాల్గొన్నారు.




## భగవంతుడా పవన్ కళ్యాణ్‌కు మంచి బుద్ధిని ప్రసాదించండి

### సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు మంచి బుద్దిని పసాదించాలని భగవంతుడిని



కోరుకుంటున్నట్లు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండల పరిధిలోని తిమ్మాజికండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అభయానుగ్రహ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు కొట్టారు. ప్రపంచంలో వున్న 140 కోట్ల హిందువుల మనుభావాలను దెబ్బతీస్తూ, కలియుగ ప్రత్యక్ష దైవం, ఆ దేవ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వారి పవిత్ర ప్రసాదం లడ్డు ను వారి స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు మంచి బుద్ధిని ?రపసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండల పరిధిలోని తిమ్మాజికండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అభయానుగ్రహ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సంజీవయ్య మాట్లాడుతూ శ్రీవారి ప్రసాదం లడ్డు తయారీలో వాడే నెయ్యి లో జంతు కొవ్వు కలవలేదని సిబిఐ సుప్రీం కోర్టుకు సమర్పించిన నివేదికలో స్పష్టంగా తెలియపరిచందన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై ప్రజాదరణను చూచి ఓర్వలేక వైసీపీ అప్రతిష్ట పాలు చెయ్యాలని చంద్రబాబు దేవున్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలకు తెరతీశారన్నారు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకొరకు స్వామివారి లడ్డు ప్రసాదం రవ్వంత దొరికితే చాలు అని పరితపించే కోట్లాదిమంది భక్తులను తీవ్ర మనోవేదనకు గురయ్యేలా మాట్లాడిన చంద్రబాబు, పవన్ శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మండల కన్వీనర్‌లు ఒట్టూరు కిషోర్‌యాదవ్, పాదర్తి హరినాధ్‌రెడ్డి, తిమ్మాజికండ్రిగ సర్పంచ్ నల్లారి ప్రకాశం, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కట్టా భవానీశంకర్‌రెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లిఖార్జునరెడ్డి, పేట చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.